

# కృప

## పూజ్యశ్రీ సాయినాథుని శరత్‌బాబూజీ

**అది శిరిడీ. శ్రీసాయినాథుని ప్రేమ లోగిలి. 1954వ సంవత్సరం, అక్టోబర్ 7వ తేదీ గురువారం, విజయదశమి పర్వదినం.**

శ్రీసాయిబాబా 36వ మహాసమాధి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సమాధి మందిరంలో అప్పటివరకు ఉన్న శ్రీసాయిబాబా చిత్రపటం స్థానే, 'బాలాజీ వసంతతాలిం' అనే శిల్పి అత్యంత మనోహరంగా మలచిన, సజీవ కళ ఉట్టిపడే శ్రీసాయిబాబా విగ్రహానికి ప్రతిష్ఠ జరిగింది. ఈ నేపథ్యంగా ఆ రోజు చారిత్రాత్మకంగా ప్రాధాన్యత సంతరించుకున్న సుదినం. అదే పర్వదినాన సకల సృష్టి, జగత్తుకు రూప'శిల్పి' అయిన శ్రీసాయి తన అవ్యాజ ప్రేమనంతా ప్రోది చేసి మలచిన ఓ మహాత్మునికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. దక్షిణ భారతావనిలో శ్రీసాయితత్త్వభావనా బీజాలకు అంకురార్పణ జరిగిన మద్రాసు (ఇప్పటి చెన్నై)లోని మైలాపూర్‌లోనే, శ్రీసాయి ప్రేమతత్త్వం మూర్తీభవించిన ఆ ప్రేమ స్వరూపం పురుడు పోసుకుంది. మైలాపూర్‌లోని 'సెయింట్ ఇస్‌బెల్లా' హాస్పిటల్‌లో శ్రీసురేంద్రబాబు, శ్రీమతి వెంకటరత్నమ్మ పుణ్యదంపతుల ప్రేమపంటగా శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ జన్మించారు. బాబాతో శ్రీబాబూజీకి ఉన్న దివ్యబంధానికి, జన్మజన్మల సంబంధానికి మంగళకరమైన శుభసూచికలివి.

ఆ కారణజన్ముని జననంతో శ్రీసాయితత్త్వ భావనలు, ప్రబోధాలే పునాదిగా, ఓ నవశకం ఆవిర్భావానికి అంకురార్పణ జరిగింది. ప్రపంచంలోనే ఓ వినూత్న సాయి ఆధారిత పథానికి, పంథా ఆవిష్కరణకు నాంది ప్రస్తావన జరిగింది.

## సాయి ప్రేమ ఒడి - శిరిడీ

సాయిపట్ల అనన్య చింతన, అగాధమైన సాయితత్త్వాన్వేషణలో నిత్య పరిశోధన, పరిశోధనా మూలాలకై సకల శాస్త్రాధ్యయనంతో జ్ఞానసముపార్జన, శాస్త్రాల ఆమూలాగ్ర ఆస్వాదనతో నిక్షిప్త రహస్యాల పరిశ్ఛేదనలో నిగ్గు తేలిన నిజాల సత్యానుభవ సిద్ధి సాధన, అధ్యయన, అనుభవాల ప్రమాణంగా అక్షర సుమాలతో అపూర్వ సాహితీ సేవన, అకుంఠిత దీక్ష, లక్ష్యశుద్ధితో పరితపించి, సుదూర సాధనా ప్రస్థానంలో – తన సర్వస్వాన్ని, సర్వజీవితాన్ని సర్వాంతర్యామి పదసన్నిధికి సమర్పించి, సర్వస్య శరణాగతి చెంది – సదా సాయినామ స్మరణ, స్ఫురణతో మహామహిమాన్వితులైన శ్రీసాయిలో మమేకమై, తాదాత్మ్యం చెందిన మహితాత్ములు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ.

– సాయిదీవెన

శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!





విజయదశమి సంచిక

# కృప

నలుగురికీ సహాయపడుతూ ఆపదలో, కష్టాలలో అండగా నిలవడమే
శ్రీసాయికి మనం అర్పించే నిజమైన పూదండ – శ్రీబాబూజీ



# కృప

## సమయం

పళ్ళు తోముకోవటానికి టైమ్ ఉంది, స్నానం చేయడానికి టైమ్ ఉంది, డ్రెస్ వేసుకోవటానికి టైమ్ ఉంది, గంటసేపు కూర్చొని టిఫిన్ చేయటానికి టైమ్ ఉంది, ప్రక్కన వాడి గురించి అవాకులు, చవాకులు చెప్పటానికి టైమ్ ఉంది, సినిమా చూడటానికి టైమ్ ఉంది, సీరియల్ చూడటానికి టైమ్ ఉంది. అన్నింటికీ టైమ్‌లుంటాయి... కానీ బాబా దగ్గర కొచ్చేటప్పటకి మాత్రం మనకు టైమ్ ఉండదు. వీటిలో దేంట్లోనన్నా సేవ్ చేసుకోలేమా?





ఆ చోల్కర్ షుగర్ సేవ్ చేసుకొని శిరిడీకి పోయినట్లుగా ఎక్కడా ఈ మొత్తం 20, ఈ మొత్తం 18 గంటల సేపు లేకపోతే, ఒకవేళ 2 గంటలు, పోతే 22 గంటల్లో 20 గంటల్లో 18 గంటల్లో 15 గంటల్లో 14 గంటల్లో అరగంట బాబాకు మనం అడ్జస్ట్ చేయలేమా? కొంచెం మన అపాయింట్‌మెంట్స్‌ని.

అయిదు నిమిషాలన్నా చాలు! బస్సులో పోతున్నారు, కారులో పోతున్నారు,
ఆ పది నిమిషాలు ఆయన గురించి ఆలోచించండి చాలు.

\- శ్రీబాబూజీ



# కృప

## ఇవ్వడమే జీవితం

నువ్వు సమాజానికి చేసిన ప్రతిదీ నీతో వస్తుంది. చనిపోయిన తరువాత కూడా నీకు శాశ్వతమైన జీవితాన్నిస్తుంది. రక్తమాంసాలతో భూమిమీద ఎన్నేళ్ళు ఊరేగేవు అన్నది కాదు లెక్క. చనిపోయిన తరువాత నువ్వు ఎన్ని సం॥లు బ్రతుకుతున్నావు? అన్నదే మనిషి జీవితానికి సార్థకత, కొలమానం.
ఈ విషయం ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

నీవు చేసిన సేవ, పంచిన ప్రేమ, పెంచిన మంచే నీ తోడొచ్చేవి.
నీ కాపు కాసేవి, నీ చావుని చంపేవి, నిన్ను అమరుని చేసేవి.

ఇంతవరకు సృష్టిలో 25వేల కోట్ల మంది మనుషులు పుట్టారు. అందులో సమాజ శ్రేయస్సులో భాగం పంచుకున్న అయిదారువేల మంది మాత్రమే వారు చనిపోయిన 100, 200 సం॥ల తరువాత కూడా మనందరి హృదయాలలో శాశ్వతంగా నిద్రిస్తున్నారు. మన ఊళ్ళల్లో మన గుండెలో గూళ్ళు కట్టుకున్నారు. అదే జీవితం. చేసిన ధర్మమే చెడని పదార్థం. చేరును నీ వెంట. వస్తావట్టిదే - పోతా వట్టిదే. ఆశ ఎందుకంటా?

**Giving is Living...** ఇచ్చేవాడెప్పుడూ పైనే ఉంటాడు. ఎంత నీరున్నా ఏం లాభం. సముద్రం క్రిందే ఉంటుంది. మేఘాల్లో కొద్దిగానే నీరుంటుంది. కానీ మనకు నీరు ఇస్తాయి. కాబట్టే ఎప్పుడూ పైనే ఉంటాయి. అందుకే అమోఘమైనది మేఘమే. తనకోసం జీవించేవాడు మనిషి - ఇతరులకోసం జీవించేవాడు మహర్షి.

ఆ ఇవ్వడం అనే లిస్టులో డబ్బు మాత్రమే కాదు, మన కాలం, మన మనస్సు, మన భావం, ఓదార్పు, ఆత్మీయత, ప్రేమ... ఇలాంటి విలువైనవే కాక ఒక్క చిరునవ్వు, గ్లాసు మంచినీళ్ళు, పిడికెడు మెతుకులు, చిన్న కౌగిలింత వంటి అల్పమైనవి మరెన్నో చోటు చేసుకుంటాయి.

ఇవ్వడం అంటే? ఏమి ఇవ్వాలి.
ఇతరులకు అవసరమైనది ప్రతిఫలాపేక్ష లేకుండా కల్పించడమే ఇవ్వడమంటే.

\- మురళీయం నుండి డా॥ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ

ఒక్కటి గమనించండి. ఈ సమాజంలో ఒక వస్తువు పని ఇంకొక వస్తువు చేయలేదు. ఒక వ్యక్తి పని మరొక వ్యక్తి చేయలేదు. ఎవ్వరిపని వారు చేయవలసినదే! ఎవరు పనిచేయకపోయినా ఆ లోటు తీరదు. ఈ సృష్టిలో ఎవరికి ఎవరూ కార్బన్ కాపీ కాదు. నీవు లేకపోతే ఏమిటి నేను చేసేస్తాను. ఎవరు చేయవలసింది వారికి నిర్దేశింపబడి ఉంది. అది వారు మాత్రమే చేయగలిగి ఉంటారు. కనుక ఎవరి వినియోగము వారిదే, ఇంకొకరు వారిలా వినియోగపడలేరు. అయితే ఇందరి వినియోగాలు, ఇందరి సేవలూ సమాజానికి కావాలి! ఇక్కడ కూడా మన మనస్సు నుండి విలువలు జారిపోయి, వినియోగమన్నది దేవుని నిర్దేశంగా భావించాలి. ఇలాంటి సాధన మనలో జరుగుతున్ననాడు ఒక మనిషి మనకు కనబడగానే భగవంతుడు ఇతని నుండి ఉద్దేశిస్తున్నదేమిటి? ఎలాంటి వినియోగాన్ని ఇతని నుండి దైవం ఆపేక్షిస్తున్నాడు. ఈ సృష్టిలో ఇతనిపాత్ర ఏమిటి అన్నది స్పష్టంగా తెలుస్తుంది. తెలిసినపుడు మనం అతనికి దోహదం చేయవచ్చు. తెలియచెప్పవచ్చు. ముఖ్యంగా ఎవరిపాత్ర ఏమిటి అన్నది గోచరిస్తుంది కాబట్టి పెద్దచూపులు, చిన్నచూపులు, త్రోసివేయడాలు, అణచివేయడాలు ఇక ఉండవు. అలా ఎవరయినా ప్రవర్తిస్తే వారికి జవాబు చెప్పుకోవలసిన సమయం తప్పక వస్తుంది. ఒకటి గుర్తించండి. దేవుని రాజ్యాన్ని మానవుడు ఎక్కువకాలం కల్లోలపరచలేడు. ఎక్కువకాలం కలుషితం చేయలేడు. ఏదో ఒక రూపంలో కల్పించుకొంటారు. కథను మళ్ళీ దారికి తెస్తాడు. నామరూపాలు ఏమయితే ఏమిటి? అక్కడ పనిచేస్తున్నది దైవమని గమనించండి. చేతులెత్తి నమస్కరించండి. అయితే అతడు దిగివస్తాడు కదా అని మనం ఊరికే కూర్చోకూడదు. ఉపేక్ష చేయకూడదు, బద్ధకించకూడదు. ఇది ఇంతేలే అని సరిపెట్టుకోకూడదు. ఎవరికర్మ వారు అనుభవిస్తారని ఉచితవచనాలు పలుకకూడదు. మనవంతు ప్రయత్నం మనం చేస్తూనే ఉండాలి. సన్నివేశానికి తగిన శిక్షణ మనం పొందుతూనే ఉండాలి. అప్పుడు దైవం మనందరినీ వినియోగించుకుంటాడు. మనలో నుండే వ్యక్తమవుతాడు. ధర్మసంస్థాపన జరుగుతుంది. విలువలస్థితి నుండి వినియోగాలస్థితికి మానవజాతి మేల్కొంటుంది. కనుక వస్తువునే కాదు, ఏ వ్యక్తినీ కూడా తక్కువచేసి చూడకూడదు. ఆ చూస్తున్నది దేవుడు చూస్తున్నాడని గమనించండి. నిజానికి అతడినే మనమలా చూస్తున్నామని గుర్తించండి. భగవంతుడు అప్పగించిన వినియోగం దైవదత్తమైనది. అది పవిత్రాతిపవిత్రమైనది. కనుక నానావిధ వినియోగాలకు మనం చేతులెత్తి నమస్కరిద్దాం. మనసారా వాటిని గౌరవిద్దాం. హృదయపూర్వకంగా వాటిని దేవుని లీలలుగా అనుభవిద్దాం. సహస్రశీర్షాలతో సహస్రపాదాలతో ఈ సృష్టికథను ఇలా నడుపుతున్న ఆ వైభవాన్ని నిరంతరం కీర్తిద్దాం. అయితే లోక వ్యవహారంలో ఎవరిపాత్రను బట్టి వారిని తగిన విధంగా పిలుస్తూ ఉండవచ్చు. తగినవిధంగా వారితో వర్తిస్తూ ఉండవచ్చు. నిజానికి వర్తించాలి కూడా. మనకు జ్ఞానం కలిగిందని వారందరికీ తెలియవలసిన పనిలేదు కదా! అలవాట్ల ప్రకారం, వావి వరుసలప్రకారం, లోకరీతులప్రకారం ఎవరితో ఎలా వర్తించాలో వారితో అలాగే వర్తిస్తూ ఉండాలి! ఆ ప్రవర్తనలో విలక్షణత ఉండ నక్కరలేదు. అయితే దైవదర్శనం మాత్రం నిరంతరం కొనసాగాలి. విలువలు కాదు, వినియోగం ముఖ్యం. విలువలు మానవుని రాజ్యం, వినియోగం దేవుని రాజ్యం, దేవుని రాజ్యంలో వినియోగానికే చోటున్నది అన్న సత్యదర్శనం సర్వకాలసర్వావస్థలయందు మన ప్రవర్తన రూపంలో వ్యక్తమవుతూ ఉండాలి. దైవం అప్పుడు మెచ్చుతాడు. అతని హస్తాన్ని నీపైన ఉంచుతాడు.

– పార్థసారథి ప్రవచనాలు

**మనకుండే మూర్ఖమైన మూఢవిశ్వాసమే మనలోని మహిషతత్త్వం.**
**మహిషాసుర మర్ధనం జరిగిన నాడే నిజమైన విజయదశమి. – శ్రీబాబూజీ**



సంపుటి : 17
అక్టోబర్ 3

కృప

సంచిక : 4
2014



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి.
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయ కుహరంలోని నిశ్శబ్ద నిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞాన సౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞాన సౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృత ధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృత ధారలలో తడుస్తూ, ఆ జ్ఞాన సౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ, 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏక కంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధుర స్వప్నం.
ఆ స్వప్న సాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్య ప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

– శ్రీబాబూజీ



లోపలి పేజీలలో

ఉన్న 'మాట' - మార్చుకోవాల్సిన 'బాట' 4
– గురుకృప

ప్రేమవాహిని 8
– శరచ్చంద్రికలు

విసుగూ విరామం 14
– శరచ్చంద్రికలు

త్రికరణశుద్ధి 20
– శరచ్చంద్రికలు

వినియోగాన్నే గమనించు 28
– పార్థసారథి ప్రవచనాలు

నిర్వహణ : **గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు**

**GURUKRUPA**
Printed at : Ramakrishna Printers, Visakhapatnam.




# ఉన్న 'మాట' - మార్చుకోవాల్సిన 'బాట'

**నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యము గదా, నీ సేవ సంసార సంతాప**
**ధ్వంసినియౌc గదా, సకలభద్రశ్రేణులం బ్రీతితో**
**నాపాదింతు గదాc బ్రసన్నులకుc గాలాధీశ కాలంబు ని**
**ర్వ్యాపారంబు గదయ్య చాలరు నినున్ వర్ణింప బ్రహ్మాదులున్.**

పోతనామాత్యుని భక్తి ప్రబంధము భాగవతము. భగవత్‌తత్త్వము వేనోళ్ళ ప్రస్తుతింపబడిన సుమధుర రచనా సారస్వతము. మానవ జీవితానికి ఏది గమ్యమో, ఏది ఎల్ల జీవులకు ఆశ్రయమో తేటతెల్లంగా తెలియచేసారు భాగవతోత్తములు. అట్టి కైవల్య పదాన్ని, పాదాలను చేరడానికి ఏది త్రోవ అంటే ఆయనంటారు "నలిన నయన భక్తి నావచే గాక సంసార జలధి దాటి చనగరాదు" భక్తినావను ఎక్కి మనసున సద్గురుని ధ్యాన సింహాసమున కూర్చొండబెట్టి స్మరణ, సేవన, కీర్తనాదులతో పూజించి తరించవచ్చని ఉవాచ. భక్తినావను ఎక్కమన్నారు! బాగానే ఉంది. పడవ నడపడం మాకు రాదే! సరంగు చెంతనే ఉన్నారు మనకు. ఎవరో కాదు – సాయి–సద్గురుమాయి. ఒక్క అడుగు సరిగా వేస్తే 'పడవ' లోకి – లేదంటే దారి తెలియని 'అడవి'లోకి. ఆ ఒక్క అడుగు వేయాలనే తపన, ఎలా వేస్తే అడుగు తడబడకుండా ఉంటుందోనన్న ఆలోచన మనలో మార్పును తెస్తుంది. సాయి 'భక్తి' నావలో అంతచోటు లభిస్తుంది. "పిడకలేరుకోవడానికి వచ్చావా? సద్గురుని తెలుసుకో", "పుట్టుకకే పురుడుపోస్తూ, నీ ఉనికినే మరిచానయా," ఏమిటి మనం చేస్తున్నది? ఎలా సాగుతోంది మన జీవనం? ధనార్జనే మనకు పరమావధా? **"ఉన్న అత్యంత తక్కువ సమయంలో ఎన్నో ఇబ్బందులు కొని తెచ్చుకుంటాం! స్థలాలు, పొలాలు, ఇళ్ళు, సంపద ఇలా ఎన్నో పోగెయ్యాలని చూస్తాం. బంధాల్లో, బాంధవ్యాలలో ఇబ్బందులు సృష్టించుకుంటాం – ఇవన్నీ ఏదో మనమే సృష్టించినట్లు, వాటికి బద్ధులమవుతాం. ఇది నిజంగా అవసరమా? ఇది తెలివిగల పనేనా? అన్నింటికన్నా మనకు ఈ ఎరుక ఉంటే చాలు. వేదాలు, గురువులు అవసరం లేదు ఈ విషయాన్ని చెప్పడానికి!**

**ఈ ఒక్క సత్యాన్ని ఎరుకలో ఉంచుకుంటే జీవితం పట్ల, వ్యక్తుల పట్ల విషయాలపట్ల మన దృక్పథమే మారిపోతుంది. ఎంత సమయాన్ని వృధా చేస్తున్నామో! కాలం మరలా తిరిగి వస్తుందా? కాలాన్ని వృధా చేయకండి. మరీ ముఖ్యంగా మీకు ఆనందాన్ని అందించని అంశాల్లో! అది ఏదైనా సరే మీకు ఆనందాన్ని అందించే విషయాల్లో సమయాన్ని వెచ్చించండి" అంటారు శ్రీబాబూజీ.**

కాలం విలువ చెప్పే మరో సంఘటన. ఒకసారి 'మహాత్మాగాంధీ' డార్జిలింగ్ వెళ్లడానికి నారోగేజ్ రైలులో ప్రయాణిస్తున్నపుడు ఒక సంఘటన జరిగింది. రైలు కొండ ఎగువకు పోతుండగా – రైలు






నిర్ణయింపబడుతున్నాయి. మట్టి ఇందుకు వినియోగపడుతుంది. రాయి ఇందుకు వినియోగపడుతుంది. బంగారం ఇందుకు వినియోగపడుతుంది. ఫలానా లోహం ఫలానా అందుకు వినియోగపడుతుంది. అన్న ఈ వినియోగాలు మాత్రం శాశ్వతాలు. అవి అలా వినియోగపడుతూనే ఉంటాయి. మరి, మనమిచ్చే విలువ. అవి పూటపూటకూ మారిపోతూ ఉంటాయి. గంటగంటకూ ఫోన్లు చేస్తూ ధర ఎలా ఉంది, ధర ఎలా ఉంది ధర అంటూ దడదడలాడిపోతూ ఏ బొంబాయి ధరల మార్కెట్లు ఫోను చేసి అడుగుతూ ఉండే వ్యాపారులెందరు లేరు! అంటే మన విలువలకు ఉన్న నిలకడ అంతమాత్రమన్నమాట!

సాధకుడయినవాడు లోకరీతిని కాదనక్కరలేదు, లోకంలో ఉంటున్నాడు గనుక, లోకంలో వర్తిస్తున్నాడు గనుక వారిలా తానూ, విలువలు, కథలు గమనించడంలో దోషం లేదు. కాని అతనికి మాత్రం విలువలకన్నా వినియోగమే ప్రధానమని తెలియాలి. ఆ వినియోగాన్ని అతడు గౌరవించాలి. అప్పుడన్నిటినీ అతడు సమంగా గౌరవించగలుగుతాడు. ఏది లేకపోయినా బండి నడవదని అతనికి స్పష్టంగా తెలుస్తుంది. విలువల భ్రమల నుండి వినియోగాల నవ్యదర్శనంలోనికి మేలుకొని సకల వస్తువులను సమదృష్టితో గౌరవించడం జరగాలి. అప్పుడే మనకు దేవుని సృష్టి అర్థమైనట్లు, అప్పుడే మనకు దేవుని దృష్టి బోధపడినట్లు.

నీళ్ళ పనిని పాలు చేయగలవా? కాని మనం నీళ్ళ కన్నా పాలకు వెల ఎక్కువ పెడతాము. కాని భగవంతుడు మాత్రం మన వినియోగాన్ని గమనించుకొని విలువ ఎక్కువ ఇచ్చినా, నీళ్ళుగా ఉండటానికి కూడా సిగ్గుపడటం లేదు. అతడికి కావలసింది మన దేహాలు నిలబడటం కదా మరి! మనం చిన్నచూపు చూస్తున్న పదార్థాలుగా ఉండటం దేవుడు మానేశాడనుకోండి. ఏం మనమెందుకుండాలి! వాళ్ళు విలువ ఇచ్చిన పదార్థాలుగానే ఉందాం అనుకొని విలువిచ్చిన పదార్థాలుగా ఉండి, మనం విలువనీయని పదార్థాలుగా ఉండటం మానేశాడనుకోండి. అప్పుడు మనమేమవుతాం!

ఒక చిత్రం గమనించండి. అన్నిటా అతడే! అన్నీ అతడే! ఏ వస్తువుకుగాని, ద్రవ్యానికిగాని, మూలానికి వెడితే గోచరించేది అతడే. మరి అలాంటి దైవం మనయెడల అపారమైన ప్రేమతో, కోటానుకోట్ల రూపాలలో మనకు అంది వస్తున్నాడు. కోటానుకోట్ల వినియోగాలు అందిస్తున్నాడు. ఆ వినియోగంలో ఎంత వైవిధ్యం! ఎంత వైభవం! కన్నుండి చూడాలేగాని ఎంతటి లీల ఇది! అతడే పాలు, అతడే పంచదార. రెండూ కలిపితేనే మనం త్రాగడం. అతడే బియ్యం, అతడే నీళ్ళు, అతడే అగ్ని. ఆ మూడూ కలిస్తేనే ఈ మూడుముద్దలు మనం తినడం. అతడే మంచం, అతడే పరుపు, అతడే దిండు, అతడే దుప్పటి. అన్నీ కలిపి వస్తేనే మనకు సుఖనిద్ర పట్టేది. ఇలా మన కథ నడవడం కోసం కోటానుకోట్ల వినియోగాలను ఏకకాలంలో అందచేస్తున్న ఈ వైభవాన్ని చూడగలిగినవేళ మనస్సు వస్తువునకు ప్రత్యేకించి విలువనిస్తుందా? విలువలు అన్న స్థితిని అసలు తన దగ్గరకు రానిస్తుందా? ఇక అక్కడ ఎల్లవేళలా గోచరించేది నానా విధ వస్తువుల వినియోగ వైభవమే! ఆయా రూపాలలో దైవం ప్రకటిస్తున్న లీలావిశేషం అనుభవమే. వస్తువులలోనే విలువలనుగాక వినియోగమును గమనించండి. అని చెబుతున్నప్పుడు ఇక వ్యక్తుల సంగతి వేరే చెప్పవలెనా? కాని తెలియని మానవుడు వ్యక్తుల మధ్యకూడా విలువలను ఎంచుతున్నాడు కదా! ఇట్లు చేయవచ్చునా? ఇట్లు చేసినపుడే తక్కువగా చూడబడేవారు తిరగబడే ప్రయత్నం చేసేది. అసలు ఆ స్థితిని మనమెందుకు తెచ్చుకోవాలి? సమస్యలను కావాలని ఎందుకు సృష్టించుకోవాలి!

## వినియోగాన్నే గమనించు

**రాయి, మట్టిబెడ్డ, బంగారపుముద్ద యెడల కూడా సాధకునకు సమదృష్టి అలవడుట అవసరము.**

సాధారణంగా మానవుడు వస్తువుల విలువలను బట్టే చూస్తాడు. ఏది విలువైనదిగా పరిగణింపబడుతున్నదో దానిని మరింత పొందాలని కాంక్షిస్తాడు. దానిని గౌరవిస్తాడు, పూజిస్తాడు. అదే సర్వస్వమన్నట్లు చూస్తాడు. ఇదంతా అతడు విలువను బట్టి చేస్తున్నాడు. సృష్టిలో ఏవి విలువయిన వస్తువులుగా పరిగణింపబడుతున్నాయో వాటి కొరకు వెంపరలాడటం, వాటిని సమకూర్చుకోవడానికి అహర్నిశలు ప్రయత్నించడం సమకూర్చుకొనినవేళ ఏదో విజయం సాధించినట్లుగా ఉప్పొంగిపోతూ ఉండటం జరుగుతూ ఉంటుంది.

ఇక్కడొక చిత్రముంది. మనిషి విలువలవైపు చూస్తున్నాడు. దైవం వినియోగంవైపు చూస్తున్నాడు. నిజానికి విలువ ముఖ్యమా, వినియోగం ముఖ్యమా ఆలోచించండి! ఈ సృష్టిలో ఒక వస్తువు చేయగలిగిన పని ఇంకొక వస్తువు చేయగలదా? మరి ఆ పని జరగాలంటే ఆ వస్తువే కావాలి కదా! వినియోగమంటే అది, మట్టిబెడ్డ చేసినపని రాయి చేసిన పని, బంగారము చేయలేదు. ఎవరిపని వారు చేయవలసిందే. సృష్టిలో అన్ని పనులు జరుగవలసినవే! కనుక సాధకుడి మనస్సు విలువల మీద నుండి వినియోగం మీదకు మళ్ళాలి. అప్పుడతడు అన్నిటినీ గౌరవించగలుగుతాడు. ఈ సృష్టిలో దేనిస్థానం దానికి ఉందని తెలుసుకుంటాడు. దేనిస్థానంలో అది ఉంటే తప్ప సృష్టి యజ్ఞం నడవదని తెలుసుకుంటాడు.

సామాన్య మానవుని మనస్సు వస్తువుల యొక్క విలువలవైపుకు చూస్తుండగా – దేవుని యొక్క దృష్టి వస్తువుల యొక్క వినియోగంపై ఉంటుంది, అసలు ఇన్ని విధాల వినియోగాన్ని సాధించడానికే అతడిన్ని రూపాలు ధరిస్తున్నాడు. బంగారం ఉండగా, ప్రక్కనున్న మట్టిబెడ్డను మనం చిన్నచూపు చూస్తాం. కాని దేవునికలా అనిపించడం లేదు. అతడు ఏకకాలంలో ఇటు బంగారంగానూ, అటు మట్టిబెడ్డగానూ కూడా ఉంటున్నాడు. ఎలా ఉండటం వల్ల ఎలాంటి వినియోగాన్ని అందించగలము. ఈ సృష్టియజ్ఞాన్ని సక్రమంగా ఎలా నడపగలము అన్నదే అతడి దృష్టి. దానికొరకు అతడు ఇన్నిటిగా అన్నిటిగా ఎన్నిటిగానో రూపొందుతున్నాడు. ఈ సత్యాన్ని గ్రహించలేని మనం కొన్నింటిని విలువగా చూస్తున్నాము. కొన్నిటిని తక్కువగా చూస్తున్నాము. కొన్నిటిని త్రోసి అవతల పారేస్తున్నాము. కాని అతడు మాత్రం చిరునవ్వుతో అన్నిటిగానూ వ్యక్తమవుతూనే ఉన్నాడు. సృష్టికథను నడుపుతూనే ఉన్నాడు.

ఒకమాట అడుగుతాను చూడండి! ఈ విలువలు ఎవరిచ్చుకున్నవి? మనమిచ్చుకొన్నవి. అవి విలువయినవని ఎవరు చెప్పుకున్నారు? మనమే చెప్పుకొన్నాం. మనమే తుమ్మి మనమే చిరంజీవ అనుకోవడం లాంటి కథ ఇది. ఇప్పుడు బంగారం చాలా విలువైంది. కొద్ది సంవత్సరాలలో అది విదేశాల నుండి అదేపనిగా వచ్చేస్తుంది అనుకోండి. దాని విలువ ఏమవుతుంది చెప్పండి మీరు. అలాగే విద్యుత్ పరికరాలు క్రొత్తగా వచ్చినప్పుడు వాటి విలువ లక్షలు, ఓహో, ఓహో, ఇది ఎంత విలువైనది? అన్నాడు మానవుడు. ఇప్పుడు వేలకొద్దిగా దిగి వచ్చాయి. మరి వాటి విలువలు ఏమయ్యాయి? కాని ఒకటి గమనించండి. విలువ మీరిచ్చినప్పుడూ వాని వినియోగం అదే! విలువ తగ్గినప్పుడూ దాని వినియోగం అదే! అంటే ఏమిటి? విలువలు మారుతూ ఉంటాయి. వినియోగాలు మాత్రం మారవు. విలువలు మానవుని మనస్సు నుండి పుడుతున్నాయి. వినియోగాలు దేవుని చేత



**సద్గురు బోధలను త్రికరణశుద్ధిగా ఆచరించిన మహత్కార్యములు సాధించవచ్చును.**

ఇంజన్‌తో బోగీలు విడివడి క్రిందకు జారుతున్నాయి. ఓ పర్వత ప్రాంతంలో బోగీలు క్రిందకు జారుతున్నాయి అన్న ఊహ కూడా భయాన్ని కలుగచేస్తుంది కదా! అలానే ప్రయాణీకులందరూ విపరీతమైన భయాందోళనలో ఉన్నారు. మన శరీరంలోని ఒక్క ఎముక కూడా దొరకకపోవచ్చు, చావు బ్రతుకుల మధ్య ఉన్నాము అన్నది అందరి ఆలోచన. అదే సమయంలో గాంధీ ఒక వ్యాసాన్ని డిక్టేట్ చేస్తున్నారు ఒకతనికి. అతను గాంధీజీని ఇలా ప్రశ్నించాడు "బాపూ! ఏం జరుగుతుందో అర్థమవుతోందా మీకు? మనం చావు బ్రతుకుల మధ్య ఉన్నాం. మనం బ్రతకకపోవచ్చు. మనం ఉన్న భోగీలు క్రిందకి దొర్లవచ్చు. వాటిని ఆపే మార్గం కనిపించడం లేదు". బాపూ అన్నారు. "ఒకవేళ మనం బ్రతికితే – ఈ సమయం అంతా వృధా చేసిన వాళ్లమవుతాం కదా! ఒకవేళ మరణిస్తే మరణిస్తాం. కానీ మనం రక్షించబడితే ఎంత సమయం వృధా చేసినట్లు? కాబట్టి మన పని మనం చేసుకుందాం" ఒక్క క్షణాన్ని కూడా వృధా చేయకూడదన్న బాపూ విధానం మనకు ఆదర్శమయితే...

**కాలం విలువ – కలువ :**

తెల్లవారింది... 'దిన' పత్రిక వచ్చింది. ఇక్కడ మొదలవుతుంది. వ్యర్థాల్ని నింపడం – అనర్థాల్ని 'కొని' తెచ్చుకోవడం. వార్తలతో ఆగం కదా! వాటిపై వ్యాఖ్యానాలు... అర్థాలు... నానార్థాలు.. ప్రతి 'పదార్థాలు'... ప్రక్కవాడితో వ్యర్థాలు... నెత్తిన వేసుకొనే అశుద్ధాలు (క్షమించండి). కాలం అనే ప్రవాహంలో జీవ సమూహమంతా నడుస్తోంది. కానీ మనిషికి ఒక్కడికే కాలాన్ని తనకనుకూలంగా మార్చుకొనే అవకాశం అందింది. ఈ క్షణం 'నేర్చు'కుంటాడు. వర్తమానంలో ఉపయోగించుకుంటాడు. నిత్య జీవితాన్ని నియమంతో నిలుపుకోవాలి, నియంత్రించుకోవాలి, పవిత్రీకరించుకోవాలి. పవిత్రీకరించుకున్న జీవితాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియాలి. భక్తి పదకొండు విధాలని నారదుడు, నవవిధాలని ప్రహ్లాదుడు ప్రకటిస్తే, శంకరులు మరింత సులభం చేసి, మూడే మార్గాలు చెప్పారు. స్మరణం, కీర్తనం, నమస్కారం అని. ప్రాతఃకాలంలో చేసే స్మరణ 'మనస్సు' ద్వారా జరుగుతుంది. కీర్తన 'మాట' ద్వారా జరుగుతుంది. వందనం 'చేతు(త)ల' ద్వారా వ్యక్తమవుతుంది. మనసు, మాట, చేత ఏకోన్ముఖమయితే – అంతే పొంతన కుదిరితే, 'మరపు' తొలగి, 'ఎరుక' కరతలామలకమవుతుంది. దీన్నే త్రికరణశుద్ధి అంటారు. 'శుద్ధి' కలిగినవాడికి 'సిద్ధి' కలుగుతుంది. సిద్ధి అంటే 'సంసిద్ధత'. ఎల్లెడలా వ్యక్తమవుతున్న సద్గురు అనుగ్రహం అర్థమవుతుంది. నీటిలో ఉన్నంతకాలం 'కలువ' కనులవిందుగా ఉంటుంది. కానీ నీటి నుంచి బయటపడ్డాక అతి తక్కువ కాలంలోనే కళావిహీనమవుతుంది. 'ఎరుక' అన్న నీటిలో ఉన్నంత కాలమే మనిషి 'కలువ'లా ఉంటాడు. తర్వాత....

**సత్యభాషణము – సత్కర్మాచరణం – ఎన్నటికీ నిరర్థకములు కావు.**

కృప

**మారితే దిన 'చర్య' - మనలో మార్పు తథ్యం 'ఆర్యా' :** దిన చర్యను మార్చుకోవడమంటే? నీ లక్ష్యంవైపు నీ మనసును కేంద్రీకరించాలి. "ప్రతి రాత్రి నిద్రపోయే ముందు ఈ రోజు మంచి పనుల కోసం ఎంత సమయం గడిపాను, వ్యర్థ ప్రసంగాలతో ఎంత సమయం వృధా చేసాను – అని ఒక్క క్షణం బేరీజు వేసుకొని ఆలోచిద్దాం. ప్రారంభంలో ఒక నిర్ణీత సమయం ఏర్పరచుకొని దానిని క్రమం తప్పక అనుసరించడం మంచిది. మన మనసు దానికి ఇష్టపడకపోయినా ఆ క్రమం మాత్రం తప్పకూడదు. కనీసం నాలుగు వసంతాలు అయినా సాధన చేయి. అయినా పురోభివృద్ధి కనపడకపోతే వచ్చి నా చెంపలు వాయించు" అంటారు శ్రీరామకృష్ణులు.

దిన చర్యను దిద్దుకోని వాడు (నాడు) గురువు (దేవుని) తో అనుసంధానాన్ని కోరడం అత్యాశే కాగలదు. దినచర్యను దిద్దుకుంటున్న వాడికి దైవమే తానుగా దగ్గర కాగలదు. రాగి 'కాగు'గా (నీళ్ళు కాచే పాత్ర) ఉంటే నీళ్లు మాత్రం వేడెక్కుతాయి. అదే రాగి 'తీగ'గా మారితే విద్యుత్ ప్రసారమయ్యి వెలుగునిస్తుంది. నీటిని కాస్తుంది. ప్రతీ పనికి చోదకమవుతుంది. ఎక్కడి నుండి మరెక్కడికైనా విద్యుచ్ఛక్తిని ప్రసరింపచేస్తుంది. 'కాగు' స్థితి నుండి 'తీగ' స్థితికి మనల్ని మలచుకోవలసి ఉంది.

**నిత్య నిర్మలం - సత్య దర్శనం :** "గురుమతులు తపస్సు అంతఃకరణంబుల శుద్ధి సేయఘనతర భక్తిన్" అంటారు పోతనామాత్యులు. ముందు అంతఃకరణాన్ని శుద్ధి చేసుకోవాలి – అదే గురుమతులు భక్తి చేయడానికి చేసే మొదటి పని. ఉన్న ఆ కాస్త మనసులోనూ నానారకాల ఆలోచనల మకిలి సింహాసనమే! సాటివారితో ప్రేమగా ఉండటం, తోటివారికి సాయపడటం, ఎల్లెడలా చిరునవ్వును ఆభరణంగా ధరించడం – కోపతాపాలకు, అసూయా ద్వేషాలకు తావివ్వకుండా ఉండటం – వృత్తిలో ఉన్నంతసేపూ ఆదర్శంగా ఉండటం – గురుస్మరణను ప్రవృత్తిగా చేసుకోవడం, ఇదీ కావాల్సింది. ఇలా జీవించిన మనిషి ఉన్నపుడే కాదు, పోయినపుడు కూడా ఉన్నట్లే! వ్యర్థ కాలక్షేపాలలో, పరనిందా ప్రసంగాలతో అన్నీ ఉన్నా ఏమీ లేనట్లు ఉండటం, సాటివారికి మంచి జరిగితే ఓర్వలేకపోవడం – ఇలాంటి పైత్యాలతో ఉన్నా లేనట్లే!

**'కాలం' చెప్పే నిజాలు - మన 'నైజాలు' :** మనిషి ఆయుష్షు వంద వసంతాలు అనుకుంటే – సుమారుగా 25 వసంతాలు నిద్ర, 20 వసంతాలు బాల్య కౌమారాలు, 20 వసంతాలు వృద్ధాప్యం, 10 వసంతాలు కాలకృత్యాలు, ఇత్యాదులు. చత్వారం లేకుండా చరిత్ర చదవగలిగి, దీపమో, ధూపమో వెలిగించాలంటే చేతులు వణకకుండా, గిరి ప్రదక్షిణ చేయాలంటే గిర్రున ఆటోలో చేద్దామన్న ఆలోచన రాకుండా, అన్న ప్రసాదం వడ్డించాలంటే అయ్యో! అమ్మో అనకుండా ఉండేది పట్టున 20-25 వసంతాలు. ఇక ఆ యవ్వనం ఎన్ని ప్రలోభాలకు ఆలవాలమవుతోందో కదా! కాలమనే 'కాలుడు' కర్కశంగా



కృప

ంటే అది చాలు. అంతేకానీ మరొకరి సత్యానికో, మరోదానికో ప్రయత్నించాల్సిన అవసరం లేదు. మీలో అస్పష్టంగా వున్న ఆ పరిపూర్ణత్వభావనను వాస్తవం చేసుకోవాలనే మీ ప్రయత్నంలో నిజాయితీగా ఉండండి – అప్పుడు మీరు పొందేది మీ స్వీయ పరిపూర్ణత్వమవుతుంది.

**భక్తుడు** : గురువుగారూ! ధైర్యవంతంగా జీవించడం అంటే ఏమిటి?

**గురువుగారు :** నా దృష్టిలో ధైర్యవంతంగా జీవించడం అంటే మనల్ని మనం ఎదుర్కోవడమే. నిజాయితీగా, ఆత్మవంచన లేకుండా, మనల్ని మనం మభ్యపెట్టుకోకుండా మనమంటే ఏమిటి అని తెలుసుకోవడం – అదే నా దృష్టిలో అత్యంత ధైర్యవంతమైన జీవితం. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి ధైర్యం కావాలి, కానీ సత్యాన్ని చూడటానికి నిజమైన ధైర్యం కావాలి. నాకు ఎడ్మండ్ హిల్లరీ, టెన్సింగ్ నార్గే కన్నా బుద్ధుడు నిజమైన ధైర్యవంతుడు అనిపిస్తుంది. వాళ్ళు కూడా ఒకవిధంగా ధైర్యవంతులే. కానీ బుద్ధునిది నిజమైన ధైర్యం. చాలామంది పిరికితనంతో జీవితం గడుపుతారు. సత్యాన్ని ఎదుర్కోలేక, జీవితంలో స్పష్టత లేకుండా గడుపుతుంటారు. ఎక్కడ చూసినా పిరికితనం, పిరికితనం, పిరికితనం! జీవితాన్ని కోల్పోతామని ఎప్పుడూ భయపడుతూ మనం జీవించే సామర్థ్యం కోల్పోతున్నాం. అది నా దృష్టిలో జీవితమే కాదు. జీవితం అంటే కేవలం బ్రతికి ఉండటమే అయితే అందులో జీవం ఎక్కడుంది? చెప్పండి?

**భక్తుడు** : గురువుగారూ! మేము మరింత ధైర్యవంతులం కావడం ఎలా?

**గురువుగారు :** సత్యాన్ని ముఖాముఖి చూడటం ద్వారా! మనం నిజంగా ఏమిటి అనేది చూడగలగడం, మనలోని ఆత్మవంచనను చూడగలగడం – ఇలా చెయ్యగలగడం అన్నింటికన్నా కష్టమైన పని. చాలామందికి ఇది కష్టంగానే ఉంటుంది. ఎవరైనా ఏదైనా వదిలించుకోవాలి అనుకుంటే ఇదిగో ఈ ఆత్మవంచనను వదిలించుకోండి.

**భక్తుడు** : గురువుగారూ! దీనిలో కష్టమేమిటంటే మమ్మల్ని మోసం చేసుకోవడంలో మేమే సిద్ధహస్తులం. ముసుగులేసుకొని మమ్మల్ని మేము చూసుకోలేకుండా ఉన్నాము. మనకు ఏ దిశలో చూసుకోవడం చాలా కష్టంగా ఉంటుందో అదే మన సరైన దిశ అంటారా?

**గురువుగారు :** నేను దిశల గురించో, మరోదాని గురించో మాట్లాడటం లేదు. మామూలు ప్రశ్నలే. మీ ఆత్మవంచనను తెలుసుకోండి, అదేమంత క్లిష్టమైన విషయమేమీ కాదు. మొట్టమొదటి అంశం ఏమిటంటే మనం ఏం చేస్తున్నామో, మనం ఏమి అంటున్నామో, మనకి ఏది కావాలని మనం అనుకొంటున్నామో వాటిని ఎరుకలో ఉంచుకోండి. ఈ మూడింటి మధ్య దూరాన్ని చూడండి. అప్పుడు మీకు తెలుస్తుంది.




నిజంగా మిమ్మల్ని అంతగా బాధిస్తోందా? మీరు ఎవరు అనే విషయంపట్ల మీకేమన్నా సందేహముందా? చాలామందికి ఈ విషయంలో సందేహం ఉంటుందని నేననుకోను – వాళ్ళు ఎవరో వాళ్ళకి తెలుసు. ఎవరో వారికి నీ గురించి నువ్వనుకుంటున్నది నిజం కాదు అని చెప్తారు. వీళ్ళు దానికి "ఓహో" అంటారు. అది కేవలం కుతూహలానికి మాత్రమే కాని వారికి అది నిజమైన అవసరం కాదు. రమణమహర్షిలాగా నిజం తెలుసుకోవడం మీ అవసరమైతే అప్పుడు తెలుసుకొంటారు. కానీ అది మీ సమస్యా అసలు? మీరు రాత్రింబవళ్ళు దానికోసం నిద్రాహారాలు మాని, "నేనెవరు? నేనెవరు?" అని పరితపిస్తున్నారా? మీ నిజమైన అవసరాన్ని బట్టి మీ చర్యలు కూడా ఉంటే అప్పుడు నటన అవసరం ఉండదు.

ఆత్మసాక్షాత్కారం పొందాలంటే ఏం చేయాలి? ఏ జపం చెయ్యాలి, ఏ సాధన చెయ్యాలి? ఏ ఆత్మవిచారం చెయ్యాలి? ఏ ధ్యానం చెయ్యాలి, ఏ నిధిధ్యాసనం చెయ్యాలి, ఏ యోగం చెయ్యాలి అనే వాటి మీద దృష్టి పెట్టకండి. ఇవన్నీ మీ నిజ అవసరం మీద, మీరు ఎంత నిజాయితీగా ఉన్నారు అనే అంశం మీద ఆధారపడి ఉంటాయి. అలా కాకుండా నిజాయితీ లేకపోతే ఈ మార్గాలంతా నిష్ఫలం, నిరుపయోగం, రమణులు నిజాయితీగా ఉన్నారు. ఒక్క నిమిషం ఆత్మవిచారం, కేవలం క్షణమాత్రపు నిజాయితీతో కూడిన ఆత్మవిచారం వలన వారు జ్ఞానులయ్యారు. ఆ నిజాయితీ, చిత్తశుద్ధి అవసరం.

**భక్తుడు** : మనలో అస్పష్టంగా ఉన్న సంపూర్ణత్వాన్ని స్పష్టం చేసుకోవడం కాకుండా వేరే సత్యంగాని, వాస్తవంగానీ ఉందా?

**గురువుగారు :** పరిపూర్ణత్వమనేది ఒక అనుభవం. స్పష్టంగా తెలియని సత్యం గురించి, వాస్తవం గురించి ఎవరికి కావాలి? (గురువుగారు నవ్వుతూ...) ఎవరైనా నిజంగా ఆ పరిపూర్ణత్వాన్ని అనుభవించాలి అనుకున్నప్పుడు వారికి అనుభవమయ్యేది సత్యమే. ఇప్పుడు మీరు అసంతృప్తిని, ఆనందరాహిత్యాన్ని, దుఃఖాన్ని అనుభవిస్తున్నారు. ఇప్పటికి ఇది సత్యం. ఒకవేళ మిమ్మల్ని మీరు బ్రహ్మం అని, పరిపూర్ణులనీ అనుకుంటే అది సత్యం కాదు. ఎందుకంటే అది మీ అనుభవం కాదు కాబట్టి. ఈ దుఃఖాన్ని మీరు పోగొట్టుకోవాలనుకోవడం నిజమైతే, మీరు ప్రయత్నం చేసి దానిని పోగొట్టుకోవడంలో విజయం సాధిస్తే అప్పుడు మీకు అనుభవమయ్యే పరిపూర్ణమైన ఆనందమనేది కూడా సత్యమే అవుతుంది. మీ జీవితం మొత్తం సత్యమే కానివ్వండి. దానిని సత్యం మీద ఆధారపడనివ్వండి. ఇప్పుడు మీకు అనుభవమవుతున్న దానిని అసత్యమని, సత్యమంటే ఎక్కడో వ్రాసిపెట్టి ఉంటుందని, దానిని పట్టుకోవాలని ఎందుకనుకుంటున్నారు? వివిధ స్థాయిలలో ఇవన్నీ సత్యాలే. మీరు మీ అన్వేషణపట్ల నిజాయితీగా ఉ






కబళించేస్తున్నాడో కదా! మనం ఎలా ఉన్నామో చెప్పే చలన చిత్ర సంభాషణ – అప్రస్తుతం మాత్రం కాదు. 'సరిగె పంచెలు కట్టినంత మాత్రాన ధనవంతులు అవుతారా బావా! భక్తి ధనం కలిగిన వారే ధనవంతులు. వాంఛా రహితులు, సుఖ సంపన్నులు."

అనుక్షణం అంతులేని ఆశ. ఉన్నదాంట్లో తృప్తిలేదు, లేనిదానికై ఆరాటం. పోనీ అది అందిందా, మరోదానికై పోరాటం – ఇదా మనిషికి కావలసింది. భక్తి ధనం ప్రోగు చేసుకోవాలి – సమున్నత సద్గురు చరణాలను చేరుకోవాలి. నరస్థితి నుండి నారాయణస్థితికి – పురుషుని నుంచి పురుషోత్తమునిగా ఎదగాలన్న కోరికను దృఢం చేసుకోవాలి. భగవత్ప్రసాదంగా అందిన ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కనీసం మనం ఏం చేయగలమో ఆలోచిద్దాం. రోజును మూడు–ఎనిమిది గంటలుగా విభజిస్తే పగలు – ఎనిమిది గంటలు–రజోగుణం, రాత్రి–ఎనిమిది గంటలు తమోగుణం, మిగిలిన ఎనిమిది గంటలు సత్వగుణం. నాలుగు గంటలు ఉదయం, నాలుగు గంటలు సాయంత్రం–సత్వగుణ ప్రధానంగా సాగుతుంది. "కనీసం ఎనిమిది గంటలైనా బాబా దగ్గర కూర్చోలేకపోతే నేను కూడా బాబా గురించి మాట్లాడేవాడినేనా?" అన్న గురుదేవుల మాటలు గుర్తొచ్చాయి కదా! సరే! కనీసం నాలుగు – నాలుగు నిమిషాలు. ఉదయం, సాయంత్రం బాబాకు కేటాయించడం సబబు కాదంటారా? సాధ్యమేనా?

ఇక మానవుడు ఇలాగే ఉండిపోతున్నాడని నడిచే 'దేవుడు' కంచి పరమాచార్యులు ఒకానొక సత్సంగంలో వేలమందితో ఇలా అన్నారు "మీరందరూ వచ్చి, నాకు డబ్బులిస్తున్నారు, పళ్ళు ఇస్తున్నారు, పూలు ఇస్తున్నారు, ఈ వేదికమీద ఇవన్నీ తెచ్చి ఉంచారు. నేను ఇవి ఏమీ అడగలేదు. నేను మిమ్మల్ని ఒక్కటి అడుగుతాను. అది మీ అందరి దగ్గరా ఉంది. ఈ పేద సన్యాసికి ఆ ఒక్కటి ఇస్తానని మాట ఇవ్వగలరా" అని అడిగారు. అడిగింది 'పెరియార్–పెద్దస్వామి' కదా! ఇచ్చేస్తామన్నారు అందరూ! పెద్దస్వామి అన్నారు "24 గం॥ల సమయంలో ఒక్క రెండు నిమిషాలు నాకు ఇచ్చేయండి. నాకు దానమిచ్చాక, అది నాది కదా! ఆ రెండు నిమిషాలు భగవంతుడిని ధ్యానం చేయండి. మీ ప్రయత్నం ఏమీ పెట్టకండి. ఇది స్వామివారికి ఇచ్చేసామనుకుని నాకు కేటాయించండి". జాతిని ఉద్ధరించాలన్న వారి ఆకాంక్షే వారిని జగద్గురువులుగా కీర్తించేటట్లు చేసింది. ***రెండు నిమిషాలు... రెండు పైసలు... శ్రద్ధ... సబూరీ.....***

కాలం విలువ తెలియక, సుఖభోగలాలసకు దాసోహమంటున్న భరతజాతికి ఆ పూర్ణకాముడు చేసిన దిశానిర్దేశమందామా? 'హరి హరి' అంటూ హరినే అయ్యాను అన్న సాయిభక్తులుగా. ఊర్ధ్వ 'దశ' నెరిగి – కాలం యొక్క విలువను తెలుసుకుందామా? మొదటి అడుగు మనదే! ***– గురుకృప***

**గురువుగారు :** నిజమైన ప్రేమ వ్యక్తీకరణ కోరుతుంది.

**భక్తుడు** : మా ప్రేమను వ్యక్తం చేయడానికి ఉన్న మార్గాలు ఏమిటి?



**గురువుగారు :** ముందు, ప్రేమను అనుభూతి చెందండి. ఆ తర్వాత వ్యక్తం చేయడం (ప్రేమను వెలిబుచ్చడమనేది) దానంతట అదే వస్తుంది. ప్రేమను వ్యక్తం చేయడానికి ప్రతి ఒక్కరికీ తమదైన మార్గం ఉంటుంది. ఇంట్లో అయిదుగురు పిల్లలు ఉంటే అయిదుగురూ ఒకేరకంగా ప్రేమను వ్యక్తపరుస్తారా? వ్యక్తపరచడానికి ప్రతి ఒక్కరికీ తమదైన పంథా ఉంటుంది. ఆ వ్యక్తీకరణను తార్కికమైన విశ్లేషణల పేరుతో, హేతుబద్ధత పేరుతో అణగద్రొక్కకుండా, ప్రతిఘటించకుండా ఉంటే చాలు. నేను భావోద్వేగానికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వడానికి కారణం తర్కానికి, తార్కిక విశ్లేషణలకు భయపడి కాదు. ఎందుకంటే వాటికి పరిమితులున్నాయని, అవి పరిపూర్ణం కాదని నాకు తెలుసు. తల్లి తన బిడ్డను ఎటువంటి షరతులు లేకుండా ప్రేమిస్తుంది. దానికి కారణాలుగానీ, విశ్లేషణలుగానీ ఉండవు.

నిజమైన భద్రతాభావం ప్రేమ నుండి వస్తుంది. నమ్మకం భద్రతా భావాన్నిస్తుందని అందరూ అనుకుంటారు. కానీ అది నమ్మకం వలన రాదు, ప్రేమ వలన వస్తుంది. ప్రేమ నమ్మకాన్నిస్తుంది. తల్లీబిడ్డల మధ్య అనుబంధానికి కారణం నమ్మకం అనుకుంటున్నారా లేక ప్రేమనుకుంటున్నారా? బిడ్డకు తల్లిమీద అంతులేని నమ్మకం ఉంటుంది.ఎందుకని? ఎందుకంటే ఆ తల్లికి పుట్టిన బిడ్డ కాబట్టి. తాను తల్లిని ప్రేమిస్తుంది, తల్లిమీద ఆధారపడుతుంది, అంతే. బిడ్డకు ఆ నమ్మకానికి ఎటువంటి కారణాలుండవు, తర్కవితర్కాలు, సిద్ధాంతాలు ఉండవు. ఆ నమ్మకం తల్లి యొక్క అర్హతానర్హతల మీద ఆధారపడి ఉండదు.

**భక్తుడు** : కానీ ప్రేమ పెరగడానికి సమయం పడుతుంది కదా?

**గురువుగారు :** ప్రేమను వ్యక్తపరచినపుడు అది పెరుగుతుంది, దానంతట అదే పెరగదు. ముందు మనలో ప్రేమ ఉందని గుర్తించాలి, తరువాత దానిని ఎంతగా వ్యక్తపరుస్తామో అది అంతగా పెరుగుతుంది. భక్తిగా మనం చేసే పూజావిధులన్నీ ఏమిటి? అవన్నీ మన ప్రేమకు వ్యక్తీకరణలే. ఉదాహరణకు, తండ్రి ఆఫీసు నుండి ఇంటికి వచ్చేటపుడు తన పాప కోసం ఒక డ్రస్సునో, ఒక బొమ్మనో తీసుకువస్తాడు.





అనుకోవచ్చు. "వీళ్ళందరూ ఉద్యోగం, డబ్బు, వ్యాపారం మొదలైన సాంసారిక బాధ్యతలలో ఇరుక్కొని ఉన్నారు, మమ్మల్ని చూడండి! మేమెంత సంతోషంగా ధ్యానం చేసుకుంటున్నామో!" అనుకొంటారు (గురువుగారు నవ్వుతూ..) నా ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ ఇలానే ఉంటారని కాదు.

ప్రపంచాన్ని పరిత్యజించి జీవితాన్ని ఆధ్యాత్మికసాధనకు అంకితం చెయ్యాలా? – అనే ప్రశ్నకు సంబంధించి భగవాన్ రమణమహర్షి చాలా స్పష్టంగా చెప్పారు : ఒకరోజు ఒక యువకుడు రమణుల వద్దకు వచ్చి "భగవాన్, నాకు ప్రపంచం పట్ల ఆసక్తి లేదు – చదువు, ఉద్యోగం, పెళ్ళి, పిల్లలు... ఆ విషయాలపట్ల కోరిక లేదు. నేను ఈ ప్రపంచాన్ని పరిత్యజించి సన్యాసం తీసుకోవాలి అనుకొంటున్నాను. నాకు మీ ఆశీస్సులు, అనుమతి దయచేయండి" అని అడిగాడు. దానికి భగవాన్, "అలా కాదు, నువ్వు తిరిగి వెళ్లి నీ పని చూసుకో, పెళ్ళి చేసుకో. నీకది మంచిదని నాకనిపిస్తుంది" అన్నారు. అప్పుడు ఆ యువకుడు, "లేదు భగవాన్, నన్ను మన్నించండి, నేను అలా చెయ్యలేను, పెళ్ళి చేసుకోలేను, ప్రాపంచిక జీవితంలో ఉండలేను" అన్నాడు. భగవాన్ మళ్ళీ, "నీకిది మంచిది కాదు, నువ్వు తిరిగి వెళ్ళి పనిచేసుకో" అన్నారు. కొంతసేపటికి ఆ యువకుడు విసుగుగా, "మీరు చిన్నవయస్సులో ప్రపంచాన్ని వదలి ఇక్కడకు వచ్చారు, సన్యాసి అయ్యారు. కానీ ఇప్పుడు నన్నేమో మీరు చేసిన పనినే చెయ్యవద్దని అంటున్నారు. మీకొక ధర్మం, నాకొక ధర్మమా? మీకు మంచి చేసిన విషయాన్ని నన్నూ చెయ్యమని చెప్పాలి కదా?" అన్నాడు. అప్పుడు భగవాన్ ఇచ్చిన సమాధానం, "నేను ఇల్లు వదలినపుడు ఎవరి అనుమతీ అడగలేదు".

భగవాన్ విషయంలో ఆయనకు మరో ఛాయిస్ లేదు – ఆయన ఇల్లు వదలిపెట్టక తప్పలేదు. అలా వచ్చేసిన ఆయన తిరువణ్ణామలైలో ఎలా ఉన్నారో మనకు తెలుసు. ఆయన ఎక్కడైనా రూమ్ బుక్ చేసుకున్నారా? ఉండడానికి ఏర్పాట్లు చేసుకున్నారా? ఆయన ధ్యానం చేసుకోవడానికి తేదీలు, సమయాలు ఎవరినైనా అడిగారా? లేకపోతే గిరిప్రదక్షిణం లేదా గుడిచుట్టూ ప్రదక్షిణం అద్భుతంగా ఉంటుందనో, మరొకటో మరొకటో ఆలోచించలేదు. ఇలా ఏమీ చేయలేదు. ఆయనకు ఆత్మానుసంధానానికి ఇరవై నాలుగు గంటలూ సరిపోయేవి కావు. కాబట్టి మన మనస్సు ఇక బహిర్ముఖంకాని స్థితి వచ్చేదాకా, పనిచేయడంలో తప్పేమీ లేదు. నిజానికి పనిచేయడం మనకు సహాయపడుతుంది.

**గురువుగారు :** చాలామంది "నాకు ముక్తికావాలి, నాకు నిర్వాణం కావాలి, నాకు ఆత్మసాక్షాత్కారం కావాలి" అనుకొంటూ తాము తీవ్రసాధకుల పాత్రను పోషించవచ్చునుకొంటారు. ఒకవేళ మీకు కూడా అలా అనిపిస్తే – అలా మాత్రం చేయకండి! మీ అవసరం ఏమిటో తెలుసుకోండి, మీకు నిజంగా ఏం కావాలి? కొంతమంది, "నేను ఎవరో తెలుసుకోవాలి" అని అంటారు. కానీ ఆ విషయం తెలియకపోవడం




అస్పష్టభావనకు స్పష్టత ఇవ్వాలి. ఎలా దానికి స్పష్టత ఇవ్వగలను? ఎలా దానిని అనుభవంలోకి తెచ్చుకోగలను?" అనే భావన మీకుంటే అప్పుడు ఏ చిన్న అన్వేషణ అయినా, ఈ ప్రాపంచికం అనబడే వాటి గురించి అన్వేషణ అయినా అర్థమవుతుంది. అలా కానప్పుడు మీలో సంఘర్షణ మొదలవుతుంది. మీరు తలకెక్కించుకొని, పెంచిపోషించుకున్న కొన్ని భావోద్వేగాలు మిమ్మల్ని ఆధ్యాత్మికత అనబడే విషయాలవైపుకు లాగుతాయి. కానీ మీలోని చాలా భావోద్వేగాలు మిమ్మల్ని ప్రాపంచిక విషయాల వైపుకు లాగుతాయి. అదీ మన పరిస్థితి. మీరు అన్వేషించేది మీ నిజమైన అవసరం కానప్పుడు అది గుర్రానికి ముందు బండిని కట్టడమవుతుంది.

**భక్తుడు** : కొంతమందికి వారు కోరుకున్న ప్రాపంచిక విషయాలను సాధించడం అసాధ్యమనిపిస్తుంది.

**గురువుగారు :** అందుకే వాళ్ళు ప్రయత్నిస్తుండాలి. ప్రాపంచికంగా వారు కోరుకునే వాటిని పొందలేక ఆధ్యాత్మికత వైపుకు మరలితే, అప్పుడు అది నిజమైన ఆధ్యాత్మికత అవుతుందా? అది ఇంకా తప్పవుతుంది. ప్రాపంచికంగా విఫలమైన వాళ్ళకి ఆధ్యాత్మికత అనేది ఏ మాత్రం ప్రత్యామ్నాయం కాదు. అక్కడ ప్రాపంచికంగా విఫలమై, ఈ ఆధ్యాత్మికత దానికంటే సులువైనది, తక్కువైనది అని భావించి ఇటుమళ్ళితే ఆ ప్రాపంచికంలో పొందిన పరాజయమే ఇక్కడా పొందుతారు. ప్రాపంచికమైన విషయాలలో మన జయాపజయాలు స్పష్టంగా అవగతమవుతాయి, మనల్ని మనం మోసం చేసుకోలేము. కానీ ఆధ్యాత్మికమైన విషయాలలో సాధకుడు అనే పేరు మీద గౌరవప్రదమైన స్థితిని ఆపాదించుకొని ముందుకు పోతాము. కానీ ఆధ్యాత్మికమైన విషయాలలో సాధకుడు అనే పేరు మీద గౌరవప్రదమైన స్థితిని ఆపాదించుకొని ముందుకు పోతాము. మన నిస్సహాయత, మన అసమర్థత, మన వైఫల్యం, సాధకుడు అనే ముసుగులో చాలా తెలివిగా కప్పిపెట్టుకోవచ్చు. ఆధ్యాత్మిక సాఫల్యత సాధకునికి అంతర్గతంగానే అనుభవమవుతుంది కాబట్టి అక్కడ మనల్ని మనం మోసం చేసుకోవడానికి అవకాశం ఉంది.

కాబట్టి ముందుగా ప్రాపంచికంగా విజయం సాధించడానికి ప్రయత్నించండి. ఒకవేళ మీ కోరిక, మీ పరిపూర్ణత్వ భావన అక్కడ నెరవేరకపోతే ఆ నిస్పృహ మీరు చేస్తున్నామనుకొనే అన్వేషణలో, మీ సాధనలో కొనసాగుతూనే ఉంటుంది. నా దృష్టిలో అది నిజమైన సాధన కాదు.

**గురువుగారు :** కొంతమందికి ఏ పనీ చెయ్యకుండా సుఖప్రదమైన జీవితం కావాలి, అలాంటి జీవితం గడపడానికి వారికి ఏదో ఒక సాకు కావాలి. వారికి అందుబాటులో ఉన్న సాకులన్నింటిలో శ్రేష్ఠంగా కనిపించేది ఆధ్యాత్మికత! (నవ్వులు...) కాబట్టి వాళ్ళు, "నేను సోమరిపోతుని, నాకు ఏమీ పనీపాటా లేదు" అని అనుకోవలసిన అవసరం ఉండదు. అంతేకాదు, పనిచేసేవాళ్ళ కన్నా తాము ఉన్నతులమని






కానీ ఆ పాపకు ప్రత్యేకంగా బొమ్మకావాలనో, డ్రస్సు కావాలనో ఉండదు. కానీ తన తండ్రి తనకు ఏదో ఒకటి ఇవ్వాలి అనుకొంటుంది. తండ్రి ఎంతగా ఇస్తూ ఉంటాడో అంతగా ఆ పాపకు తండ్రితో అనుబంధం పెరుగుతుంది. "నా ప్రేమ నా గుండెల్లో ఉంటే చాలు, బయటకు చూపించాల్సిన అవసరం లేదు. అయినా అసలు ఇలా చూపించవలసిన అవసరమేమిటి?"... ఏ తండ్రి అయినా ఇలా అనుకొంటాడా? ఒకవేళ ఆ తండ్రి తన ప్రేమను వ్యక్తం చేయకపోతే, తన బిడ్డను తాను అలా దగ్గరకు తీసుకొని ముద్దుచెయ్యకపోతే కొంతకాలానికి తన ప్రేమ పొడిబారిపోతున్నదన్న విషయం అతనికే అర్థమవుతుంది. అందుకే ప్రేమను ఎప్పుడూ వ్యక్తం చేయాలి. ఈ పూజావిధులు, నమస్కారం చేయడం, అగరుబత్తీలు వెలిగించడం, పువ్వులు సమర్పించడం... ఇలా భక్తి వలన వచ్చిన ఇవన్నీ కూడా ప్రేమ నుండి పుట్టినవే. ప్రేమను వ్యక్తం చేస్తున్నంత వరకు అవి నిజమైన పూజావిధులు, అలా కాకపోతే వాటికి విలువే లేదు. మనం చేసే పని ఏదైనా మన ప్రేమను వ్యక్తం చేస్తున్నంతవరకు అది పూజే అవుతుంది.

**భక్తుడు** : గురువుగారూ! భక్తి దానంతట అదే కలుగుతుందా? లేక మనం పెంపొందించుకోవాలా?

**గురువుగారు :** మనలో భక్తికి తొలి ప్రేరణ సహజంగానే కలగాలి. ఒక్కసారి అది మనలో మొలకెత్తాక దానిని రకరకాల మార్గాలలో పెంపొందించుకోవచ్చు. మనమెవరినైనా ప్రేమించినపుడు ఆ ప్రేమను వ్యక్తపరచడానికి చేసే పనులనే, తిరిగి మళ్ళీ మనం చేసినపుడు మనలో అదే భావోద్వేగం కలుగుతుంది. ఉదాహరణకు, ఎవరైనా ఆనందపారవశ్యంలో ఒక అందమైన రాగాన్ని స్వరపరచి దానిని మీకు వయొలిన్ మీద వినిపిస్తే, మీరు కూడా అదే పారవశ్యానుభూతిని పొందగలుగుతారు. ఒక తండ్రికి తన బిడ్డపట్ల ప్రేమ కలిగినపుడు, బిడ్డను దగ్గరకు తీసుకొని ముద్దుపెట్టుకుంటాడు. అది ఆయన ప్రేమకు సహజమైన వ్యక్తీకరణ. కానీ అతనికి అంతటి ప్రేమభావన లేనప్పుడు కూడా తన బిడ్డను దగ్గరకు తీసుకొని ముద్దు పెట్టుకున్న మరుక్షణం అతనిలో అదే ప్రేమానుభూతి కలుగుతుంది.

**భక్తుడు** : అంటే మనం చేసే పనులు భావోద్వేగాన్ని కలిగిస్తాయా?

**గురువుగారు :** అవును. కేవలం భక్తి విషయంలోనే కాదు. మీరు చేసే ప్రతి దాంట్లో ఈ విషయాన్ని చూడవచ్చు. మనం చేసే పూజావిధులకు అర్థమిదే. మీలో భక్తి భావాన్ని కలిగిస్తున్నంతవరకు మనం చేసే ఆ పూజావిధికి అర్థముంటుంది. పూజావిధుల యొక్క ఉద్దేశ్యమిదే. పూజావిధులన్నీ ప్రేమకు వ్యక్తీకరణలుగానే మొదలయ్యాయి. అవన్నీ కూడా ఒక విధమైన భావోద్వేగాన్ని వ్యక్తం చేసేవే. వాటిని తిరిగి తిరిగి చేయడం ద్వారా మనలోనూ అదే భావోద్వేగం కలుగుతుంది.

**భక్తుడు** : కానీ అవి కొన్నిసార్లు యాంత్రికమవుతాయి కదా?

**గురువుగారు :** అవి యాంత్రికమైతే ఆ పూజావిధులకు అర్థం లేదు. అప్పుడు వాటిని మీరు వదిలి పెట్టేయవచ్చు. కానీ కొన్నిసార్లు అవి అర్థరహితమైనవిగా కనిపించినప్పటికీ మనం వాటిని తిరిగి తిరిగి చెయ్యడం ద్వారా అవి మనలో భక్తిభావాన్ని కలిగించవచ్చు. మనలో ప్రేమను రగిలించి, దానిని సంరక్షించుకోవడానికి ఇంకే దారీ లేనపుడు, మనకుండే చిట్టచివరి మార్గమిదే.

**భక్తుడు :** మీరు తరచుగా గురువుకి, భక్తుడికి మధ్య సంబంధం తల్లికి, బిడ్డకి మధ్య ఉండే సంబంధం లాంటిది అని అంటారు. అయితే మేము ఎప్పటికీ ఒక బిడ్డగానే ఉండిపోతామా? అసలు ఈ బిడ్డ ఎప్పటికైనా ఎదుగుతుందంటారా, గురువుగారూ?

**గురువుగారు :** మనమంతా పిల్లలమే. ఎదిగిపోయిన పిల్లలం! (నవ్వులు...) మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, మీకు నచ్చినా, నచ్చకపోయినా మిమ్మల్ని నేను పిల్లల్లాగే చూస్తాను. ఓ బిడ్డ నిజంగా ఎప్పుడు బిడ్డ అవుతుందంటే తల్లితో (ఆ బిడ్డకు) గల అనుబంధం వలన. బిడ్డకు నిస్సహాయత, అభద్రతాభావం ఉన్నప్పటికీ అవి ఆ రకంగా వ్యక్తం కావు. తల్లి ఇచ్చే సంరక్షణను బిడ్డ తన హక్కుగా భావిస్తుంది. తల్లిపై తనకుండే ప్రేమ వలన ఆ సంరక్షణ పొందడం ఆ బిడ్డ హక్కు అవుతుంది. తల్లి పాలిచ్చినందుకు బిడ్డ ఎప్పుడైనా కృతజ్ఞతలు చెప్తుందా? అయినా తను ఎందుకు చెబుతుంది? అది తల్లి యొక్క సహజ స్పందన. అక్కడ బిడ్డకు తన నిస్సహాయత కంటే తల్లి సంరక్షణే అనుభవమవుతుంది. తల్లిగానీ, తండ్రిగానీ తనతో ఉన్నంతవరకు ఆ బిడ్డ వారితో పూర్తి అనుబంధంలో ఉండి, నిశ్చింతగా ఉంటుంది.

**భక్తుడు :** అయితే గురువుగారూ, నేను మీ సహాయాన్ని ఓ హక్కుగా కోరవచ్చన్నమాట!

**గురువుగారు :** నువ్వు పసిబిడ్డవనే భావం నీకుంటే! (గురువుగారు నవ్వుతూ..)

**భక్తుడు :** గురువుగారూ! కొన్నిసార్లు మీ దగ్గర మౌనంగా కూర్చున్నప్పుడు నా హృదయంలో ఒకలాంటి తీవ్రమైన బాధ, దుఃఖం కలుగుతుంది. నాకెందుకిలా జరుగుతోంది?

**గురువుగారు :** అది మంచిదే. కొంతమందికి తాము ఏదో పోగొట్టుకుంటున్నట్లు, ఏదో కోల్పోతున్నట్లు భావన కలుగుతుంది. అందుకని వారికి అది దుఃఖంగా అనుభవమవుతుంది. అవును, అప్పుడు బాధ కలుగుతుంది. అయినా అది మామూలు బాధలాంటిది కాదు, అది వేరొక రకమైన బాధ. ఓ మధురమైన బాధ. అది బాధగా ఉన్నప్పటికీ మనం దానిని ఇష్టపడతాం! అందుకే కదా మీరు నా దగ్గరకు మళ్ళీ మళ్ళీ వచ్చి కూర్చుంటున్నారు. (గురువుగారు నవ్వుతూ...) అది మధురమైన బాధ ఎందుకయింది? ఆ బాధను మనం మళ్ళీ మళ్ళీ కావాలనుకుంటాం కాబట్టి. ఎప్పుడైతే అక్కడ ప్రేమ ఉంటుందో అప్పుడు

**ప్రేమ వ్యక్తీకరణకు ఆర్థిక స్థోమత కొలమానం కారాదు. -శ్రీబాబూజీ**





శాసించకుండా చూసుకోండి!

**గురువుగారు :** డబ్బు సంపాదించడం, ఆస్తులు ఉండటం మంచిది కాదని నేను చెప్పడం లేదు, అదేమీ తప్పుకాదు, అయితే ఆ విషయాన్ని ఒప్పుకోండి. నిజం చెప్పండి : “నేను ఆధ్యాత్మికమైన వ్యక్తినని, కేవలం ఆధ్యాత్మికసాధనలోనే ఉండాలని అనుకొన్నాను. కానీ అది నిజంకాదు. నాకు నిజంగా కావలసింది కొంచెం భూమి, ఒక మంచి సౌకర్యవంతమైన ఇల్లు, దండిగా డబ్బు. నా అప్పులు తీరే మార్గం”. మీకు నిజంగా కావల్సింది అది. బాబాను దానికోసం స్పష్టంగా అడగండి. బాబా ఇస్తారు. అప్పుడు మీరు ఆనందంగా ఉంటారు. అప్పుడు అక్కడ ఎటువంటి అంతరమూ ఉండదు, సంఘర్షణ ఉండదు, వైరుధ్యం ఉండదు, అపరాధభావన ఉండదు, ఆత్మవంచన ఉండదు – అది మంచిది.

**భక్తుడు :** గురువుగారూ! ఒక వ్యక్తి ఆత్మజ్ఞానం కోసం ప్రయత్నించడానికి ముందు ప్రాపంచికంగా విజయం సాధించాలి అనుకొంటే?

**గురువుగారు :** అలా అనుకొన్నప్పుడు అతను ముందు దానికోసమే ప్రయత్నించాలి. ఎందుకంటే అతనిలో అస్పష్టంగా ఉన్న పరిపూర్ణత్వభావన (ఆనందభావన) ప్రాపంచిక విషయాలవైపే ఉంది. ఒకవేళ మీరు అవన్నీ అనిత్యం, అశాశ్వతం, నిరర్థకం అని చెప్పి వీటికి అతీతమైన దానికి పట్టుకోవాలని ఉద్బోధించి అతని అన్వేషణను దారి మళ్ళిస్తే అతని అన్వేషణకు అర్థముండదు. ఎందుకంటే ఇలా చేసే ప్రయత్నం సహజమైనది కాదు, తెచ్చిపెట్టుకున్నటువంటిది. ఆ వ్యక్తి తనకు నిజంగా అవసరం లేని దానికోసం ప్రయత్నిస్తున్నాడు. తనకు తానుగా ఈ ప్రాపంచికమైన ఆనందాన్వేషణ అర్థరహితమని తెలుసుకున్నప్పుడు అన్వేషణ అనేది అతనికి నిజమైన అవసరంగా మారుతుంది. అలా కాకపోతే అతను మరొక సాధకుణ్ణి అనుకరించడమవుతుంది.

బుద్ధునికి నిజమైన అవసరం కలిగింది, ఆయన అన్వేషించారు. కానీ మీరు అలా కేవలం బుద్ధుణ్ణి అనుకరించడంలో అర్థంలేదు. ఈ ప్రపంచంలోనూ, జీవితంలోనూ ఉన్న నిగూఢమైన అంశాలను తెలుసుకోవడానికి నిజంగా మీరు అంత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారా? అది నిజమే అయితే అది మీ అవసరం. అప్పుడు మీరు అన్వేషకులు, సాధకులు. కానీ ప్రపంచంలో అందరికీ అదే అవసరం ఉంటుంది అని అనకండి. మీ ఆనందాన్ని మీరు ఎక్కడ అనుభూతి చెందుతున్నారు? మీరు అక్కడ నుండి మొదలుపెట్టాలి. కాలంతోపాటు ఆనందంపట్ల మీ భావనలు మారుతుంటాయి కాబట్టి మీ అవసరాలూ మారవచ్చు. ఒకవేళ మీరే గనుక ప్రతి నిమిషం, “నాకు నా పరిపూర్ణత పట్ల ఉన్న

**నా మాటల అర్థం మీకు సరిగ్గా బోధపడటం లేదు. -శ్రీసాయిబాబా**

లగ్నం చేయండి. మీరేమిటి అనేదానిపట్ల స్పష్టత తెచ్చుకోండి. అప్పుడు మీకు ఆ స్థాయిలో అయినా ఆత్మసాక్షాత్కారమవుతుంది. (గురువుగారు నవ్వుతూ...) ఆ అంతరం లేకుండా పోయినప్పుడు మనం ఎదగగలం.

**భక్తుడు :** గురువుగారూ! నా లక్ష్యాన్ని పరిపూర్ణం చేసుకోవడానికి నేను ఎంతో దూరంగా ఉన్నాననిపిస్తుంది. దీని వల్ల నాకు నిరాశానిస్పృహలు కలుగుతున్నాయి. ఈ నిరాశానిస్పృహలను నా పథంలో ముందుకు సాగడానికి నాకు సహాయపడేలా మార్చుకోవచ్చా?

**గురువుగారు :** మార్చుకోవచ్చు. దేనినైతే మీరు నిరాశ అని అనుకొంటున్నారో దానినే మీరు మరింత ఆశాజనకంగా మారడానికి ఉపయోగపెట్టుకోవచ్చు. అప్పుడు అది మీ చేతలలో ప్రతిఫలిస్తుంది. అది వివిధ రకాలుగా జరగవచ్చు. మనం చెప్పిందే చెయ్యాలి, ఆ రెండూ ఒక్కటే కావాలి. మనం చెప్పే మాటలు, మనం చేసే పనుల మధ్య దూరం మన నిరాశకు కారణమవ్వచ్చు. కొంతమంది వారి మాటలకు, చేతలకు మధ్య దూరాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. మరికొంతమంది సొంతం ఆ ప్రయత్నమే వదిలేస్తారు. ఇక ఆ ప్రయత్నమే వదిలేస్తే అసలు దూరం అనే ప్రశ్నే రాదు. (గురువుగారు నవ్వుతూ...) మీలో ఆ అంతరాన్ని తగ్గించుకోవాలనుకొనేవారు వారి ఆలోచనలను, మాటలను, చేతలను ఒకేవిధంగా ఉండేలా చూసుకోవడం, అంటే వాటి మధ్య విభేదం లేకుండా చేసుకోవడమే దానిలోని కీలకాంశం. శాస్త్రాలు చెప్పేదీ ఇదే. మనమేం చేసినా త్రికరణశుద్ధిగా చేయాలి – ఆలోచన, మాట, క్రియ. ఎప్పుడైతే ఈ మూడూ ఒక్కటవుతాయో, అది సరైన క్రియ. లేకపోతే అది ఆత్మవంచనకు దారితీసి మనలో నిరాశానిస్పృహలకు, మరింత ఆత్మవంచనకు అవకాశం కల్పిస్తుంది.

**గురువుగారు :** మీ మాటలకు, చేతలకు మధ్య అంతరాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించండి. మీరు చేసే పనులను మార్చుకోలేకపోతే కనీసం మీరు చెప్పే మాటలనన్నా మార్చుకోండి. ఉదాహరణకు , “గురువుగారూ, మీరు లేకుండా నేను ఉండలేను. ఒక్కరోజు మీ నుంచి దూరమైనా నేను చచ్చిపోతాననిపిస్తుంది” అని చెప్పడానికి బదులు, “లేదు, అది నిజం కాదు. మీకు దూరంగా ఉన్నా నేను ఆనందంగా ఉండగలను. నిజానికి నాకు కారులో ఫ్రీగా లిఫ్ట్‌కి ఇబ్బంది లేకపోతే, హోటల్‌లో రెంట్‌కి ఇబ్బంది లేకపోతే, నాకు అన్ని రకాలుగా సౌకర్యంగా ఉండి ఇంకేదీ అడ్డురాకపోతే, అలా అయితే నాకు మీ దగ్గర ఉండటం అనేది చాలా విలువైనది గురువుగారూ”... ఇలా అనండి. దానిని అంగీకరించండి! అది మీకు స్పష్టతనిస్తుంది. నిజంగా మీరేంటి? మీరేం చెయ్యగలరు? అనేది మీకు తెలుస్తుంది. లేకపోతే మీ ఆత్మవంచన కొనసాగుతూనే ఉంటుంది. ఎట్టి పరిస్థితులలోనూ ఒక్కటి మాత్రం మనలో నుంచి తరిమివేయాలి – ఆత్మవంచనను, మనకు మనం నిజాయితీగా లేకపోవడాన్ని. ఆత్మవంచన మిమ్మల్ని





ఆ బాధ బాధగా అనుభవమవ్వదు. ఉదాహరణకు, మీకు ప్రేమ ఉంది కాబట్టి ఇక్కడ, ఇంత రాత్రి, చలిలో వణుకుతూ కూర్చోవడం మీకు బాధగా అనిపించడం లేదు.

బిడ్డ, తండ్రి గుండెల మీద నిలబడి పైకి క్రిందకు ఎగురుతూ ఉంటే తండ్రికి నొప్పి కలుగవచ్చు. కానీ ఆ తండ్రి, “ఇంకా, ఇంకా, ఇంకొక్కసారి, ఇంకొక్కసారి” అంటాడు. తన బిడ్డ అలా చెయ్యడాన్ని అతను ఇష్టపడతాడు. కాబట్టి ప్రేమ ఉన్నప్పుడు విషయమంతా మారిపోతుంది. అది బాధకాని బాధ, వేదన కాని వేదన. అప్పుడు ఆ ఎడబాటు వేరుగా ఉంటుంది, ఆ వేచి ఉండటం వేరుగా ఉంటుంది.

**భక్తుడు :** గురువుగారూ! మనం చేసే పనులు మన కోసం కాకుండా భగవంతుని కోసం చెయ్యాలా? మనం అలా చేస్తే మన ప్రేమ పెరుగుతుందా?

**గురువుగారు :** ఒక పాప ఏం చేసినా తన కోసమే తను చేసుకుంటుంది. తండ్రి కోసం చెయ్యదు. తన ఆనందం కోసమే తను ఆడుకుంటుంది. కానీ తను ఆడుకునే బొమ్మలన్నీ తన తండ్రి ఇచ్చినవేనని (బహుకరించినవేనని) ఆ అమ్మాయికి తెలుసు. ఆ అమ్మాయి ఆ బొమ్మలతో ఆడుకోవడాన్ని ఎంతగా ఇష్టపడుతుందో, ఎంతగా వాటితో ఆడుకుంటుందో అంతగా తనకు ఆ బొమ్మలు ఇచ్చిన తండ్రినీ ప్రేమిస్తుంది. ఆ అమ్మాయి ఆడుకునేది బొమ్మలతోనే అయినప్పటికీ ఇక్కడ అంతర్లీనంగా ఉండే సూత్రం ఏమిటంటే వాటన్నింటినీ తనకిచ్చిన వారి పట్ల ప్రేమే. మీ జీవితం యావత్తూ ఒక బహుమతే. మీరు దానిని భగవత్ప్రసాదితమనో, ప్రకృతి ఇచ్చిన వరమనో – ఎలా అన్నా సరే – అది ఖచ్చితంగా మీ ప్రయత్న ఫలితం కాదనేది మాత్రం సుస్పష్టం. అందుకనే జీవితమనేది ఒక బహుమతి.

ఈ జీవితమనే బొమ్మతో ఆనందంగా, పారవశ్యంగా ఆడుకోండి. కానీ జీవితం మీకిచ్చిన వరం అన్న ఎరుకతో ఉండాలి. ఆ ఎరుకే మిమ్మల్ని ఒక బిడ్డలా ఉండేటట్లు చేస్తుంది. బిడ్డగా ఉన్నప్పుడు ఈ ఎరుక ఉంటుంది. కానీ ఎదిగేకొద్దీ తాను స్వతంత్రంగా ఆలోచించడం మొదలుపెట్టి, ఈ బహుమతులన్నీ తనకు వేరొకరు ఇచ్చారన్న విషయం మర్చిపోతుంది. ఆ ఇచ్చేవారే “కారణం”, ఆ కారణ ఫలితమే ఈ జీవితం. బిడ్డ పెరిగేకొద్దీ తన జీవితం తల్లిదండ్రులు ఇచ్చిన బహుమతి అనే ఈ ప్రాథమికమైన సత్యాన్ని మరచిపోతుంది.

**గురువుగారు :** సత్సంగం అనేది మనమందరం కలసి కూర్చుని మన సద్గురువుపట్ల మనకు గల ప్రేమను వ్యక్తం చేసుకోవడానికి ఒక మిష మాత్రమే. మీకు తోచిన రీతిలో ప్రేమను వ్యక్తపరచండి, అంతే. అదే సాధన, అదే భక్తి, అదే యోగం, సేవ... మీరు దానిని ఎలాగైనా పిలవండి. మీరు

ప్రేమిస్తున్న లక్ష్యంపట్ల మీరు ఎలా స్పందిస్తున్నారనేది తెలుసుకోండి. మన ప్రేమను ఎలా వ్యక్తపరచాలో, ఎలా అనుభూతి చెందాలో తెలుసుకోండి. మీరు ఎంతగా వ్యక్తపరుస్తారో, అంతగా ఆ ప్రేమను అనుభవంలోనికి తెచ్చుకోగలుగుతారు. అందుకే ప్రేమను వ్యక్తపరచడం అవసరం.

**భక్తుడు :** గురువుగారూ! నేను మనస్సును ఏకాగ్రం చేయాలనుకొంటాను. కానీ నా మనస్సు నిరాకరిస్తుంది.

**గురువుగారు :** మనస్సును ఏకాగ్రం చెయ్యడానికి నేను వ్యతిరేకం కానప్పటికీ, నేను దానికి అంత ప్రాముఖ్యతనివ్వను. నేను హృదయానికి, భావోద్వేగానికి, ప్రేమకు ప్రాధాన్యతనిస్తాను. మన భావోద్వేగం ఎక్కడ (ఏ విషయంపట్ల) బలంగా ఉంటుందో అక్కడ మన మనస్సు అప్రయత్నంగానే లగ్నమవుతుంది. ప్రేమ నుండి ఏకాగ్రత వస్తుంది. మీరు బాబాను ఒకసారి నిజంగా ప్రేమించడం మొదలుపెడితే మీ ఆలోచనలన్నీ ఎప్పుడూ బాబా మీదనే కేంద్రీకృతమవుతాయి. మనం ఎవరినైతే ప్రేమిస్తామో వారి మీదనే, దేనినైతే ఇష్టపడతామో దాని మీదనే మనస్సు లగ్నమవడమనేది మనస్సు చేసే పని, అది దాని సహజధర్మం. అక్కడ మనం చేసే ప్రయత్నమేముంటుంది? ఉదాహరణకు ఒక అబ్బాయి ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాడనుకొందాం. అతను ఎప్పుడూ ఆ అమ్మాయి గురించే ఆలోచిస్తూ ఉంటాడు. అతను ప్రతి అమ్మాయిలో తను ప్రేమించిన అమ్మాయినే చూస్తాడు. అతను ఆ అమ్మాయిని మరచిపోలేడు. ఇక దేనిమీదా దృష్టిపెట్టలేడు. అది చదువుకావచ్చు, వ్యాపారం కావచ్చు, రోజువారి పనులు కావచ్చు – అతని మనస్సంతా ఆ అమ్మాయి మీదే ఉంటుంది. ఇంతటి ఏకాగ్రచిత్తాన్ని సాధించడానికి అతను చేసిన యోగమేంటి? (గురువుగారు నవ్వుతూ...) ఏమీలేదు! కేవలం అతను ప్రేమిస్తున్నాడంతే. మీకు అంతటి ప్రేమ ఉంటే ఏకాగ్రత దానంతటదే వస్తుంది, ఎందుకంటే అది ప్రేమ యొక్క పర్యవసానం.

**భక్తుడు** : గురువుగారూ! మనలో ప్రేమను పెంచుకోవడమెలా?

**గురువుగారు :** ప్రేమను వ్యక్తం చేయడం ద్వారా, అనుభూతి చెందడం ద్వారా పెంచుకోవచ్చు. ప్రాపంచికంగా ప్రేమ విషయాన్నే తీసుకోండి. ఒక అబ్బాయి, అమ్మాయి ఒకరినొకరు చూసుకున్నారు. తొలిచూపులోనే వారిలో ఏదో స్పందన కలుగుతుంది. వారిని ఒకరినొకరు ఇష్టపడతారు. విషయం అంతటితో ఆగిపోతుందా? ఆగదు. ఇద్దరూ మాట్లాడుకొని ఒకరోజు రెస్టారెంట్‌కు వెళతారు. మొదట అది అరగంట, తరువాత రెండు గంటలు, తరువాత మూడు గంటలవుతుంది. నిరంతర సాహచర్యం వలన ప్రేమ పెరుగుతుంది. ఆ తరువాత ఒక దశలో వారు ఒకరినొకరు వదిలి ఉండలేక ఇంకా దగ్గర కావాలని అనుకొంటారు. ఒకరిపట్ల ఒకరు తమ ప్రేమను వ్యక్తం చేయాలనుకొంటారు. "నీకు తెలుపురంగు ఇష్టమా? అయితే నేను తెలుపు డ్రస్సు వేసుకుంటాను". ఇలా ఎప్పుడూ తాను ప్రేమించే వ్యక్తిని





తెలియచేసేది మనం చేసే పనులే. అంతేగానీ మనం మాట్లాడే మాటలలో, చేసే ఆలోచనలలో కావు. మన చేతలే నిజమైన కొలబద్ద. మీరు గనుక దాని గురించి ఆలోచిస్తే మీరు చేసేదానికి, మీ ఆలోచనలకు ఎంత దూరం ఉందో తెలుస్తుంది.

ఉదాహరణకు, సత్సంగంలో ఒకరు, "గురువుగారూ, మిమ్మల్ని శిరిడీలో చూడాలని ఉంది!" అంటారు. నేను శిరిడీ వెళ్ళినప్పుడు సరిగ్గా ఆ వ్యక్తే అక్కడ ఉండడు. (గురువుగారు నవ్వుతూ...) అది నన్నెప్పుడూ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సరిగ్గా చూడాలి అని చెప్పిన వ్యక్తే అక్కడ ఉండడు! ఆ తేడా ఎందుకు వస్తుందో మీకు తెలియదు – మనోవాసనల వలనా, ఆకర్షణల వలనా, ఇతర ప్రేరణల వలనా? సాధారణంగా మీలో ఈ వైరుధ్యం ఉన్న విషయం కూడా మీకు అసలు తెలియదు. అలానే ఇంకొకరు, "గురువుగారూ, పర్వదినాల సందర్భంగా వేలాదిమంది వచ్చినప్పుడు అక్కడ మిమ్మల్ని దర్శించుకోవడం నాకెంతో ఇష్టం. ఆ దర్శనం చాలా శక్తివంతంగా ఉంటుంది" అంటారు. కానీ తీరా చూస్తే సరిగ్గా ఆ వ్యక్తే అక్కడ ఉండడు. (గురువుగారు నవ్వుతూ...) నేను అదేదో తప్పనో, వాళ్ళేదో కోల్పోతారనో అనడం లేదు. చెప్పేదానికి, చేసేదానికి మధ్యన గల అంతరాన్ని మీకు చూపించడానికి చెప్తున్నాను. మీలోని ఏదో సూక్ష్మమైన అడ్డంకి మిమ్మల్ని ఆ ప్రయత్నం చేయనీకుండా అడ్డుకొంటోంది. అది ఎంతో సూక్ష్మంగానే ఉంటుంది కానీ అదే సమయంలో బయటకు అది ఎంతో స్పష్టంగా కనిపిస్తుంది. బయట నుంచి చూసేవాళ్ళకు, అంటే నాలాంటి వారికి ఆ తేడా చాలా స్పష్టంగా తెలుస్తుంది, కానీ ఆ వ్యక్తికి అది కనిపించదు. వాళ్ళు, "నేనేమి తప్పు చేస్తున్నాను? ఆ అడ్డంకి ఏమిటి? నాకు కనిపించడం లేదే" అని అనవచ్చు కూడా. కాబట్టి ఇక్కడ కావాల్సింది ఏమిటంటే విచక్షణ, విశ్లేషణ. లోతుగా ఆలోచించండి, విచారణ చెయ్యండి! అది చాలా కష్టమే, అది కత్తిమీద సాము లాంటిది. లేదా బాబా చెప్పినట్లు, దున్నపోతు మీద నాన్వేఘాట్‌ను దాటడం లాంటిది. దురదృష్టవశాత్తూ బాబా మీకు ఈ దున్నపోతును ఇచ్చారు. (గురువుగారు తమను తాము చూపించుకుంటూ, నవ్వుతూ...) ఏం చేస్తారు చెప్పండి? ఇంకా మీరు దాటవలసిన నాన్వేఘాట్‌లు చాలా ఉన్నాయి.

ప్రతిరోజూ నేను ఇలాంటి ఉదాహరణలు ఎన్నో చూస్తుంటాను. చాలా స్పష్టంగా, ప్రస్ఫుటంగా ఉంటాయి. మీ గురించి మీరు ఏమనుకుంటున్నారు, ఏం మాట్లాడుకుంటున్నారు, ఏం చేస్తున్నారు అనే వాటి మధ్య అంతరాన్ని తగ్గించుకోమని చెబుతున్నాను. మనం చేసే పనులు మనం చెప్పే మాటలను నిర్ధారించాలి. ఆ ఫలితమే మనమేమిటి అనేది చూపిస్తుంది. కాయను బట్టి చెట్టును నిర్ణయించమంటారు కదా!

మీ ఆలోచనలు, మీ మాటలు, మీ పనులు – ఈ మూడింటినీ ఒకటి చేసుకునే ప్రయత్నం మీద

**గురువుగారు :** మనుషులు ఏ విషయాలకైనా అలవాటు పడిపోతారు. తమ ఆరాధ్యదైవం (సద్గురువు) పట్లయినా అంతే. వాళ్ళు ఆ భావోద్వేగాన్ని కోల్పోయి బోర్ ఫీలవుతారు. అందుకే ప్రతి ఒక్కరూ మార్పును ఇష్టపడతారు. వేరే ఇతర ఆకర్షణలేవీ లేనప్పుడు మాత్రమే మీకు బోర్ కొట్టదు.

**భక్తుడు :** గురువుగారూ! మీకు ఏ విషయంలోనూ ఇప్పటిదాకా బోర్ కొట్టలేదా? మీకు ఆ భావన ఎలా ఉంటుందో తెలుసా?

**గురువుగారు :** సాధారణంగా అందరూ నన్ను, "మీకు బోర్ కొట్టదా గురువుగారూ, బయటకు వెళ్లకుండా ఎప్పుడు అవే నాలుగు గోడల మధ్య, ఒకే రకంగా ఉండటం?" అని అడుగుతూ ఉంటారు. నా ఆహారపు అలవాట్లు – ప్రతిరోజూ ఒకే రకమైన పదార్థాలు తినడం– గురించి కూడా మాట్లాడుతూ ఉంటారు. నాకు కూడా, "నాకెందుకు విసుగు పుట్టడం లేదు, ఎందుకు నాకు కాస్త మార్పులు చేర్పులు చేసుకోవాలనిపించడం లేదు, రకరకాల ఆహార పదార్థాలను ప్రయత్నించాలనిపించడం లేదు? (నవ్వులు...) గత నలభై ఎనిమిది సంవత్సరాలుగా ఉదయాన్నే నేను అదే చద్దన్నం, అదే పచ్చడి, అదే మిరపకాయలు తింటున్నాను!" అనిపిస్తుంది. కానీ నాకేమీ బోర్ కొట్టడం లేదు!

**గురువుగారు :** ఎవరైనా సత్యాన్ని తెలుసుకున్నప్పుడు అది వారికి పునర్జన్మ అని, ఆ తరువాత వారికి ప్రతి క్షణమూ నూతనంగానే ఉంటుంది అని ఎక్కడో చెప్పబడింది. ఆయనకు ఆ పునర్జన్మ ఒక్కసారే కాదు, నిత్యం పునర్జన్మ పొందుతూనే ఉంటారు. ఎందుకంటే ప్రతి నిమిషం ఆయనకు క్రొత్తగానే ఉంటుంది. ఆయన జీవితాన్ని గత స్మృతులు, అనుభవాల నేపథ్యంలో కాకుండా సరిక్రొత్తగా ఆస్వాదిస్తూ ఉంటారు. మనం చూడవలసింది, అనుభవంలోకి తెచ్చుకోవలసిందీ ఇదే. మీకు ప్రతి నిమిషం నిత్యనూతనంగా ఉంటే బోర్ కొట్టడమనేదే ఉండదు.

## త్రికరణశుద్ధి సెప్టెంబర్ 2014



**గురువుగారు :** మన గురించి మనం ఏమనుకుంటున్నాము, మనం ఏమి చెబుతున్నాము, మనం ఏమి చేస్తున్నాము – ఈ మూడు విషయాల మధ్య అంతరాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించమంటాను. అలా కాకుంటే మనల్ని మనం ఆత్మవంచన చేసుకోవడానికి, మనం చేసే పనులపట్ల మనకు ఎరుక లేకుండా పోవడానికి దారితీస్తుంది. నిజంగా మనం ఏమిటి అనే విషయాన్ని



సంతోషపరచడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అలా వాళ్ళ ప్రేమను వ్యక్తపరుస్తారు. అలా ప్రేమను వ్యక్తం చేసేకొద్దీ అది మరింతగా అనుభవమవుతుంది. ఆ ప్రేమ ఎంతగా పెరుగుతుందంటే, "నువ్వు లేకుండా నేను ఉండలేను. నువ్వే నా జీవితం, నేనంటూ లేకుండా నేనే నువ్వైపోవాలని ఉంది" అనే స్థాయికి చేరుకుంటుంది. (గురువుగారు నవ్వుతూ...) సాధారణంగా లౌకికమైన ప్రేమలో ఇలాగే ఉంటుంది కదా? భక్తిపూర్వకమైన ప్రేమలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది.

కాబట్టి నిరంతర సాంగత్యం (కాంటాక్ట్) వలన అనుబంధం, ప్రేమ పెరుగుతాయి. మీకు అనుభవమైన ఆ ప్రేమను – ఆ మిణుకుమిణుకుమనే చిన్న దీపం లాంటి ప్రేమను నిలుపుకోవడానికి నిరంతర సాంగత్యం (కాంటాక్ట్) అవసరం. మీరు చాలారకాలుగా ఆ సాంగత్యంలో ఉండవచ్చు.

**భక్తుడు :** కొన్నిసార్లు నాకూ నా సద్గురువుకూ మధ్య దూరం ఎక్కువగా ఉందనిపిస్తుంది. అంతరంగంలో కూడా నాకు ఇంకా చేరువ కావాలని ఉంది.

**గురువుగారు :** అది మంచిదే. సాన్నిహిత్యాన్ని కోరుకోవడమనేది ప్రేమ లక్షణం. మన లక్ష్యంతో (సద్గురువుతో) ఒక్కటయ్యేదాకా అలా అనిపిస్తూనే ఉంటుంది. శ్రీరామకృష్ణులు, కాళీమాత విషయాన్నే తీసుకోండి. శ్రీరామకృష్ణులు కాళీమాతకు పూలతో పూజ చేస్తూ చేస్తూ కొంతసేపటికి ఆ పూలను తమ మీదే వేసుకునేవారు. కాళీమాత తమలోనే ఉన్నట్లు ఆయన ఎంత గాఢంగా అనుభూతి చెందేవారంటే ఆయనకు తమకు, కాళీమాతకు భేదం తెలిసేదికాదు. ఆ కాళీమాతకు పూలను అర్పిస్తున్న ఆయన చేయి అప్రయత్నంగా ఆయనవైపుకు తిరిగేది. కానీ అక్కడ ఆయన తమను తాము పూజించుకోవడం లేదు, కాళీమాతనే పూజిస్తున్నారు. కాళీమాత తనలోనే ఉన్నట్లు ఆయన ఎంత ప్రగాఢంగా అనుభూతి చెందేవారంటే ఆయన ఆమెతో సంపూర్ణమైన తాదాత్మ్యాన్ని పొందేవారు.

**భక్తుడు :** మా సద్గురువును కలుసుకున్నప్పుడు ఆయన పట్ల మా ప్రేమ మొదలయింది. అది ఆరంభమైతే, మరి దీనికి ముగింపు ఏమిటి?


**గురువుగారు :** మనవైపు నుండి అది ఆరంభమే. సుదీర్ఘమైన తుదిలేని ప్రేమకథకు ఆరంభం. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా మనం ఆయనతో ఒక్కటయినప్పుడే దానికి ముగింపు. ఏ ప్రేమకథైనా – ప్రాపంచికమైన ప్రేమైనా సరే చివరి గమ్యం ఏమిటి? ప్రేమించిన వ్యక్తితో ఒక్కటవ్వడమే కదా! సద్గురువు విషయంలోనైనా అంతే. కానీ అది మరింత ప్రగాఢంగా ఉంటుంది.

**భక్తుడు :** అంటే, ప్రారంభంలో మనకు అనుభవమయ్యే ప్రేమకు, చివరలో మనకు అనుభవమయ్యే ప్రేమకు తేడా ఉంటుందా?

**గురువుగారు :** లేదు, తేడా ఏమీ ఉండదు. అది ఒక సాధన లాంటిది కాదు. ప్రారంభంలో మనలో కలిగిన ప్రేమ చాలా అస్పష్టంగా, అవ్యక్తంగా ఉంటుంది. అది ఇంకా ఇంకా స్పష్టతను సంతరించుకొంటూ పోయి చివరకు ఆ ప్రేమ మన నుండి వేరు కాదని మనకు వాస్తవపూర్వకంగా అనుభవమవుతుంది. ఈ మధ్యలో జరిగేదంతా ఆ అనుభవ వికాసమే (unfoldment) నేను దానిని ప్రేమ పెరగడమని, వృద్ధి చెందడమని కాకుండా ప్రేమ వికసించడం అంటాను.

ఒక మొగ్గ వికసించి పువ్వుగా మారుతుంది. ఆ మొగ్గ పువ్వుగా మారడానికి దానికి క్రొత్తగా ఏమీ కలవలేదు. అలాగని పువ్వు మొగ్గ నుండి వేరు కాదు. ఆ మొగ్గే పువ్వుగా వికసిస్తుంది. అందుకనే నేను దానిని 'వికసించడం' అంటాను. ముకుళించుకొని ఉన్నదేదో, మడతలలో దాగి ఉన్నదేదో నెమ్మదిగా మడతల నుండి విడివడుతుంది. అదే వికసించడమంటే. అప్పుడు మనం అందులో ఉన్నదానిని చూడగలుగుతాము. అది మరింత స్పష్టమవుతుంది. మరింత వాస్తవమవుతుంది. అదే ప్రత్యక్షం చేసుకోవడం (discover) అంటే. [ఆ మడతలు, తెరలు (cover) తీయడమే discover] మడతలూ, తెరలూ తొలగిపోయి అందులోని సత్యాన్ని దర్శించడమే సాక్షాత్కారం, ఆ మడతల నుండి సత్యాన్ని వెలికితీయడమే ముక్తి. మీరు దానిని ఎలా పిలిచినా సరే – ఏ పదాలైనా దానినే సూచిస్తాయి.

## విసుగూ విరామం *ఆగష్టు 2014*



**భక్తుడు** : గురువుగారూ! వాస్తవం నుండి తప్పించుకొనే ప్రయత్నంలో చాలామంది ఎందుకు దురలవాట్లకు లోనవుతుంటారు?

**గురువుగారు :** ఎందుకంటే వాళ్ళు, తామెందుకూ పనికిరాని వారమనే భావన నుంచి, వారి జీవితంలోని విసుగు నుంచి తప్పించుకోవాలనుకుంటారు. చాలామంది టి.వి., సినిమాలు, నవలలు, వార్తాపత్రికలు, వినోద కార్యక్రమాలు, పిచ్చాపాటి కబుర్లు ఇలాంటి వాటి ద్వారా వాస్తవం నుండి తప్పించుకోవాలని చూస్తారు. ఒకవేళ ఇవి చాలకపోతే కొంతమంది మద్యం, మాదకద్రవ్యాలతో ప్రయత్నిస్తారు. అవి వారిని వాస్తవం నుంచి తప్పించుకొనేలా చేసే మరొకస్థితికి తీసుకువెళతాయి కాబట్టి వారు వాటికి బానిసలుగా మారవచ్చు.

**భక్తుడు** : ఎందుకు వాళ్ళు అలా వాస్తవం నుండి తప్పించుకోవాలి అనుకొంటారు?

**గురువుగారు :** వారి వాస్తవస్థితి వారికి ఎంతో భరించరానిదిగా ఉంటుంది. ముందు, మీరు దేని





ఎప్పుడూ ఏదో క్రొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటారు. ఉదాహరణకు, ఒక వారం గంగానది ఒడ్డున ఉన్నాము, అంతా చూసేశాము. ఇక సరిపోతుంది గురువుగారూ, ఆపైన ఉన్న మంచుపర్వతాల దాకా వెళదామా, ప్లీజ్" అంటారు. ఎప్పుడూ మన మనస్సులను ఇతరత్రా వేరే విషయాలపై మళ్లించాల్సిన అవసరమేముంది? బోర్ కొట్టడం అనే మీ అనుభవంలోనికి బోర్ వేస్తే (ఆ లోతుల్లోకి వెళ్తే), జీవజలం పెల్లుబికి మీరు అద్భుతమైన అనుభవాలను పొందుతారు.

**భక్తుడు** : నేను బోర్ కొట్టడాన్ని పరిశీలిస్తూనే ఉన్నాను, నాకు దానికి సమాధానం ఇంకా దొరకలేదు.

**గురువుగారు :** అలా చేస్తూనే ఉండండి, అది అంత సులభం కాదు. ఎందుకంటే అది మీ వ్యక్తిత్వంలో భాగమైపోయి, మీ ఉనికికి ఆధారంగా ఉంటుంది. మీరు దాన్ని నిజంగా ముఖాముఖి ఎదుర్కొంటే అది ఏమిటనేది మీకు తెలుస్తుంది. బోర్ కొట్టడమనేది ఒక అస్పష్టమైన అనుభవం. దానిని అనుభవిస్తున్నవారు కూడా దానిని వివరించలేరు. నేను దాని గురించి వివరించడం మొదలుపెట్టి, మీకు సమాధానాలిస్తూ పోతే మీకు కేవలం నా సమాధానాలు మాత్రమే తెలుస్తాయి. ఇక మీరు మీ అన్వేషణను ఆపేస్తారు. ఉదాహరణకు, "నేనెవరు?" అనే విచారణకు "నేను ఆత్మను" అని ముందుగానే సమాధానం ఇచ్చినట్లు ఉంటుంది. ముందే ఒక సమాధానంతో మొదలుపెడితే అక్కడ నిజమైన విచారణ ఎక్కడుంది? (గురువుగారు నవ్వుతూ...) ఆత్మ విచారణ చేస్తున్న చాలామంది విషయంలో జరిగేది ఇదే, వారు విచారణ మొదలుపెట్టేముందే వాళ్ళు తమకు సమాధానం తెలుసనుకుంటారు. దానిని తమ మనస్సుల మీద రుద్దడానికి, అదే సమాధానమని మనసును నమ్మించడానికి (హిప్నటైజ్ చేయడానికి) ప్రయత్నిస్తారు. కాబట్టి, ఇప్పుడు దీనిని (బోర్ కొట్టడాన్ని) నిజమైన విచారణకు మొదటిమెట్టుగా చేసుకోండి – ప్రశ్నలోనే సమాధానం ఉంది. కానీ అదేమిటో ఇప్పుడే నేను చెప్పేస్తే అది మీ అన్వేషణా స్ఫూర్తిని దెబ్బతీస్తుంది. మీరు ప్రశ్నలతో ఎంత సతమతమైతే నాకు అంత సంతోషం! (గురువుగారు నవ్వుతూ...)

**భక్తుడు** : బోర్ కొట్టడాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమనిపిస్తోంది.

**గురువుగారు :** అవును, అది ముఖ్యమైనదే, ఎందుకంటే అది నీకు సంబంధించినది. రమణమహర్షి గురించి, దత్తాత్రేయుల గురించి, సాయిబాబా గురించి తెలుసుకోవడం అంత ముఖ్యం కాకపోవచ్చు. కానీ మీ గురించి మీరు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటారా? అది మీకు సంబంధించిన విషయం – అది మీ అనుభవం, మీ అసంతృప్తి, మీ అన్వేషణ, మీ ఆనందం లేదా ఆనందరాహిత్యం. నేను మీకు ఎంతో విలువనిస్తాను.




నా ఆనందానికి ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది? ఈ కాలక్షేపాలు లేకుండా నేను బ్రతకలేనా?" అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ విసుగును లోతుగా మీరు గమనించినట్లయితే చాలా భయాలు కలుగుతాయి. అందుకనే అది చాలా కష్టం.

మనం బోర్లు లాంటి వాళ్ళమే, కానీ ఎండిపోయిన బోర్లు వంటి వారం. (నవ్వులు...) అందుకే ఆ ఖాళీని నీటితో నింపుకోవడానికి మనం తాపత్రయపడుతూ ఉంటాం. కానీ మనం అంత లోతుగా బోరు వేయడం లేదు కాబట్టి నీళ్ళు పైకి రావడం లేదు – ఇంకా లోతుల్లోకి వెళ్ళడానికి ప్రయత్నించండి. ఇంకొక్క అడుగు లోపలికి వెళ్ళడానికి ప్రయత్నించండి. అప్పుడు నీళ్ళు కనిపిస్తాయి. ఆ నీళ్ళు పెల్లుబికి మీ బోరుని నింపుతాయి. అప్పుడు అది ఎందరికో నీళ్ళను అందిస్తుంది. చుట్టుప్రక్కల గల పొలాలను సస్యశ్యామలం చేస్తుంది.

**భక్తుడు** : గురువుగారూ! మీరు క్రితం సత్సంగంలో సద్గురువు స్థితిని క్షణమాత్రంగానైనా దర్శించడం గురించి మాట్లాడారు. మేమంతా ఆ స్థితిని క్షణమాత్రంగానైనా దర్శించి ఉంటామని, అలా కాకపోతే ఇప్పుడిక్కడ ఉండేవాళ్ళం కాదని చెప్పారు. నేను దాని గురించి ఆలోచిస్తూ ఉన్నప్పుడు, "ఆ దర్శనం ఎందుకు క్షణికంగా ఉంది? చక్కని, సుదీర్ఘమైన దర్శనంగా ఎందుకు లేదు?" అని నాకు అనిపించింది.

**గురువుగారు :** నిజానికి, నా ప్రశ్న కూడా అదే! (గురువుగారు నవ్వుతూ...) ఆ దర్శనం కేవలం క్షణికంగానే ఎందుకుంది? మీరు దానిని ప్రత్యక్షంగా ఎందుకు దర్శించలేకున్నారు? దానికి కారణమేమిటంటే ఆ క్షణికమైన వీక్షణంతోనే మీరు సంతోషంగా ఉన్నారు, అలా దాగుడుమూతలు ఆడటం మీకు ఇష్టం! "ఎందుకు దర్శనాలు అలా క్షణకాలంపాటే దొరుకుతున్నాయి, నేను దానిని ఎందుకు సంపూర్ణంగా చూడలేక పోతున్నాను?" అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. ఆ స్వల్ప దర్శనాన్ని నిరంతర అనుభవంగా మారనీయకుండా ఏవి అడ్డుపడుతున్నాయో అప్పుడు మీకు తెలుస్తుంది. "ఆ క్షణికమైన దర్శనం ఏమిటి? దాని నుండి నన్ను ప్రక్కకు మరల్చేది ఏమిటి?" అని ఆలోచించండి. నిజానికి ఆ క్షణికమైన దర్శనం నుండి మనం ప్రక్కకు మరలడం లేదు. ఎందుకనో మనం అది క్షణమాత్రంగానే చాలనుకుంటాం, అప్పుడే మనం దానిని ఇంకా ఆస్వాదిస్తాం. ఒకవేళ అది నిరంతర దర్శనంగా మారితే మనకు విసుగు (బోర్) పుడుతుంది. ఎందుకంటే మనకు ఎప్పుడూ ఏదైనా క్రొత్త విషయాలు, ఉత్సాహభరితమైన, ఉత్తేజపూరితమైన విషయాలు కావాలి. దీని గురించి మరింతగా తెలుసుకోవడానికి మీకొక మార్గాన్ని చెబుతాను. ప్రతి ఒక్కరికీ బోర్ కొట్టడమనే అనుభవం ఉంటుంది. దానిని పరిశోధించండి, పరిశీలించండి, పరీక్షించండి. అప్పుడది మీకు, మీ మనస్సుకు సంబంధించిన ఎన్నో ఉత్కంఠభరితమైన మిస్టరీలను బహిర్గతం చేస్తుంది. మీకు బోర్ కొడుతున్నంతవరకు మీరు






నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారో, దేనిని అసలు అంగీకరించ లేకపోతున్నారో దానిని తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. చాలామందికి అది ఏమిటో తెలియదు. వారి జీవితం వారికి భరించరానిదిగానూ, విసుగుగానూ ఉంటుంది. కాబట్టి వారికి ఉత్తేజాన్నిచ్చేది ఏదో కావాలనుకొంటారు. అందువల్లనే ఇటువంటి వ్యసనాల పట్ల ఆకర్షితులవుతారు. వారు ఆ ఉత్తేజం కోసం ఇంకా ఇంకా వెతుకుతూ ఉంటారు. అందుకనే ప్రమాదకరమూ, విచిత్రమూ అయిన పనులు – వారి ప్రాణం మీదకు వచ్చే రకరకాల సాహసకృత్యాలు చేస్తుంటారు. ప్రమాదకరమైన క్రీడలైన – స్కైడైవింగ్, వైల్డ్ వాటర్ రాఫ్టింగ్, బంగీ జంపింగ్ మొదలైన వాటిపట్ల ఆసక్తి పెరగడాన్ని మీరు ప్రతిచోటా చూడవచ్చు. ఇలా చేయడం ద్వారా వారు తమ జీవితాలలోని విసుగు నుండి తప్పించుకోవడానికీ, ఉత్తేజాన్ని పొందడానికీ ప్రయత్నిస్తున్నారు. వారికి జీవితంలో అన్నీ ఉంటాయి, దేనికీ లోటు ఉండదు, కానీ వారికున్న సుఖసౌఖ్యాల వలన వారు జీవితం యొక్క మధురిమను ఆస్వాదించలేకపోతున్నారు. ఉత్తేజం కోసం వారు చేసే అన్వేషణకు అంతం అంటూ ఉండదు. కొంతమంది మాదకద్రవ్యాలు తీసుకోవడానికి కారణమేమిటంటే అది వారికి కాలగతి స్ఫురణకు రాకుండా చేస్తుంది. అందుకనే ఆధ్యాత్మిక సాధనల ముసుగులో కొంతమంది కపట సాధువులు మత్తుపదార్థాలు తీసుకుంటారు.

**భక్తుడు** : కాలగతిని మర్చిపోవడం ఎందుకంత ఆనందంగా ఉంటుంది?

**గురువుగారు :** కాలం గడవడమనేది మనకు చాలా కష్టమైన విషయం. మనం ఎలాగోలా ఈ జీవితాన్ని గడపాలి. కాబట్టి కాలాన్ని ఎలాగోలా గడిపేయడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తాము. అందుకనే ఈ కాలక్షేపాలన్నీ ఉన్నాయి.

**భక్తుడు** : గురువుగారూ! మీరు మా మనోవాసనలు (conditionings) గురించి మాట్లాడుతూ, ఒక మనోవాసనను (pattern) మరొక వాసనతో తీసివేయడం గురించి చెప్పారు. ఈ వాసనలన్నీ తొలగిపోయాక ఇక మిగిలేది ఏమిటి?

**గురువుగారు :** ఏమవుతుంది? వాసనలన్నీ తొలగిపోయాక కూడా ఇప్పుడు జీవించినట్లే అప్పుడూ జీవించాలి. (గురువుగారు నవ్వుతూ...) అదే మన సమస్య. అందుకనే మీ వాసనలను మీరు వదిలిపెట్టలేరు. మీ అహాన్ని నిలుపుకోవడానికి, మీకు వినోదాన్నివ్వడానికే ఈ వాసనలు ఉన్నాయి. వాటి అవసరం మీకు లేకపోతే ఈ మనోవాసనలు వాటంతటవే పోతాయి. మీరు విసుగును (బోర్ కొట్టడాన్ని), కాలక్షేపాల పట్ల మోజును జయించగలిగితే మీ వాసనలు పోతాయి.

**భక్తుడు** : మాకు అనుభవమవుతున్న విసుగు(boredom)ను మేము జయించాలని మీరనుకుంటున్నారా?

**గురువుగారు :** అవును. బోర్ కొట్టడం అనేది ఒక అద్భుతమైన అనుభవం! మీరు దాని లోతుల్లోకి వెళితే ఎన్నో సూక్ష్మమైన విషయాలు తెలుస్తాయి. మనకు బోర్ కొట్టడమనే విషయం చాలా చిన్నదిలాగా కనిపిస్తుంది. కానీ ఆలోచించి చూడండి – అసలు బోర్ కొట్టడం అంటే ఏమిటి? మనకు ఎందుకు బోర్ కొడుతుంది? అసలు మనలో బోర్ (విసుగు) అనే అనుభవం దేనికి కలుగుతోంది? ఒక రెడీమేడ్ సమాధానం ఇవ్వకుండా ఆలోచించి చూడండి. మనం ఈ బోర్ కొట్టడాన్ని తేలిగ్గా తీసుకుంటున్నాం కాబట్టి అది చాలా చిన్న విషయంలాగా అనిపిస్తోంది. కానీ అదంత తేలికైనది కాదు. మనకు కాలక్షేపాలు ఎందుకు కావాలి? ఏమీ చెయ్యకుండా లేదా ఏమీ ఆలోచించకుండా మనం కాసేపు కూడా ఎందుకు ఊరికే కూర్చోలేకపోతున్నాం? అలా కాసేపు కూర్చోగానే మనస్సులో స్వంత కాలక్షేపాలు సృష్టించుకుంటాం. మనస్సులో మనమే ఒక స్వంత సినిమా తీస్తాం. ఆ సినిమాకి మనమే నిర్మాత, దర్శకుడు, నటుడు మరియు రచయిత కూడా!! ఎందుకని? మీరు ఈ బోర్ కొట్టడం అనే అనుభవం యొక్క లోతుల్లోకి వెళితే మీకు చాలా విషయాలు తెలుస్తాయి. అంతరంగంలోని ఎన్నో సూక్ష్మాలను మీరు తెలుసుకోగలుగుతారు. ఈ పరిశీలన ఎంతో ముఖ్యం. అది మీరు ఎంత డొల్లగా ఉన్నారో మీకు చూపిస్తుంది. అప్పుడు "ది హోలోమెన్" కవితను టి.ఎస్. ఇలియట్ ఎంత అద్భుతంగా వ్రాసాడో మీకు అర్థమవుతుంది.

**భక్తుడు :** మేము కాలక్షేపం కోసమే మా వాసనలను, అలవాట్ల(pattern)ను అలా ఉంచు కుంటున్నామా?

**గురువుగారు :** కేవలం కాలక్షేపం కోసం మాత్రమే కాదు, అది మన అవసరం కూడా! ఆ వాసనలే మన అహానికి ఆధారం. అవి లేకపోతే మన అహం తునాతునకలైపోతున్నట్లు అనిపిస్తుంది. అందువల్ల, సహజంగానే మనం అవి కోల్పోవాలనిగాని, వదులుకోవాలనిగానీ అనుకోము.

**భక్తుడు :** గురువుగారూ! నేను బోర్ కొట్టడం అనే దాన్ని గమనిస్తూ ఉన్నాను. కానీ దానిని జయించడం అంటే ఏమిటో నాకు అర్థం కావడం లేదు.

**గురువుగారు :** మీ వాసనలను పోగొట్టుకోవడానికి బోర్ కొట్టడం అనేదాన్ని పరిశీలించుకోవడం ఒకానొక పద్ధతి. కొంతమందికి అది ఒక మార్గాన్ని చూపిస్తుంది. ఒక సూక్ష్మాన్ని అవగతమయ్యేలా చేస్తుంది. అప్పుడు వాళ్ళు వెంటనే, "నేను ఎప్పటినుండో వేరే రకంగా ప్రయత్నిస్తున్నాను కానీ వాసనలను తెలుసుకోవడానికి ఇది చాలా సులువైన మార్గం" అని అంటాను. ఈ మార్గం మీకు సరైనది కాకపోవచ్చేమో. వాసనలను వదిలించుకోవడానికి మీరు వెయ్యి రకాలుగా ప్రయత్నించవచ్చు. ఇది ఒకానొక మార్గం మాత్రమే. అంతేగానీ ఇదే ఉత్తమమైన మార్గం అని కాదు. మీ హృదయానికి నచ్చిన మార్గాన్ని, మీకు అనువైన మార్గాన్ని ఎన్నుకోవాలి.



**భక్తుడు :** మాలోని డొల్లతనాన్ని (హోలోనెస్) తప్పించుకోవడానికి మా జీవితాలను కాలక్షేపాలతో నింపుకుంటున్నామంటే మమ్మల్ని మేము మోసం చేసుకోవడమే కదా!

**గురువుగారు :** నిజంగా చెప్పాలంటే, కావాలని అలా మనల్ని మనం మోసం చేసుకోము. మన లోపల ఏముంది – మనం ఏమిటి, మనం ఏమి కాదు – అనే నిజాన్ని ఎదుర్కోవడానికి మనకు గల అడ్డాలు, అయిష్టత వలన మనం ఒక విసుగు(boredom)ను రకరకాల విషయాలతో నింపుకుంటాం. సత్యాన్ని చూడలేక మనం ఇలా కళ్ళు మూసుకోవడానికి చేసే ప్రయత్నమే ఆత్మవంచన. మనలోని డొల్లతనాన్ని, అసమర్థతను లేదా చేతగానితనాన్ని ముఖాముఖి చూడటానికి మనకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. దానిని కప్పిపుచ్చుకోవడానికి మనం రకరకాల విషయాలను ఆశ్రయిస్తాం. ఏవైనా క్రొత్త అభిరుచులు, కాలక్షేపాలు, వినోదాలతో మనల్ని మనం తీరిక లేకుండా ఉంచుకుంటాం. ప్రతి ఒక్కరూ కొద్దోగొప్పో ఇలా చేస్తూనే ఉంటారు, చాలామంది విషయంలో ఇదంత ప్రమాదకరం కాదు. కానీ ఇలా తప్పించుకోవడం, కప్పిపుచ్చుకోవడం శృతి మించితే అది ఒకరకమైన జబ్బుగా మారుతుంది.

ఒక విధంగా చెప్పాలంటే ప్రతి ఒక్కరూ తమను తాము మోసం చేసుకుంటూనే ఉన్నారు. అది దాదాపుగా మనుషులందరికీ ఒక సహజ లక్షణం. ఈ స్థితికి పూర్తిగా విరుద్ధమైనది మహాత్ముల స్థితి – అదే ఆత్మసాక్షాత్కార స్థితి. ఆత్మసాక్షాత్కారానికి సరిగ్గా వ్యతిరేకమైనది ఆత్మవంచన. అంతేకదా (నవ్వులు..) మనకున్నది ఆత్మవంచన. బాబా, రమణమహర్షి లాంటి గొప్ప మహాత్ములకున్నది ఆత్మసాక్షాత్కారం.

**గురువుగారు :** ప్రతి ఒక్కరికీ బోర్ కొడుతుంది. మీకు బోర్ కొట్టినపుడు నిజంగా ఏమి జరుగుతోంది? ఆ వెలితిలోనికి, ఆ బోర్‌లోనికి, ఆ ఖాళీలోనికి చూడటానికి ప్రయత్నించండి. అక్కడ మిమ్మల్ని మీరే చూసుకోగలుగుతారు. కానీ మీకు మీ బోర్‌లోనికి అంత లోతుగా చూడటం లేదు.

**భక్తుడు :** బోర్ అంటే ఏమిటి?

**గురువుగారు :** రంధ్రం. నీళ్ళు అవసరమైతే భూమి లోపలికి బోరు వేస్తారు. దీన్నే ఇక్కడ (ఇండియాలో) "బోర్‌వెల్" అని పిలుస్తారు.

**భక్తుడు :** నా విసుగును నేను పరిశీలించడానికి ముందే నేను ఆ బోరును (ఖాళీని) నింపేసాను. ఇప్పటికే చాలా ఆలస్యమయింది.

**గురువుగారు :** నిశ్చలంగా ఉండి చూడటానికి ప్రయత్నించండి. "ఇప్పుడు నా అనుభవం ఏమిటి? నాకు ఏం జరుగుతోంది? కాలక్షేపం నాకు నిజంగా అంత అవసరమా? అది నాకు నిజంగా కావాలా?